ప్రతి అక్షరం - ప్రజల కోసం
# రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
యాదాద్రి భువనగిరి
పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 59
మంగళవారం 30 జూలై 2024 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## 'అగ్నిపథ్'పై
### రాహుల్ వర్సెస్ రాజ్‌నాథ్



**రొమింగ్ న్యూస్ ప్రతినిధి న్యూఢిల్లీ -**
కేంద్ర బడ్జెట్‌పై విపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన విమర్శలకు కేంద్ర మంత్రులు దీటుగా స్పందించారు. ఈ క్రమంలో 2లో

## తెలంగాణలో రెండో విడత రైతు రుణమాఫీ



**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమా ఫీ కార్యక్రమాన్ని ఎట్ట కేలకు కాంగ్రెస్ ప్రభు త్వం చేసి చూపిం చింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది కూడా. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటి మొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ 2లో

## విద్యుత్ కొనుగోళ్లపై సభలో నిప్పులు చెరిగిన రేవంత్

**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజూ వాడీవేడిగా కొనసాగుతున్నాయి. శాసనసభలో విద్యుత్ రంగంపై చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ సర్కార్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం మాట్లాడుతూ..."సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే.. ఆల్రెడీ చర్లపల్లి జైలులో అన్నట్లు ఉంది. ఈ సభ్యుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అంశాలు ప్రస్తావించారు. సత్య హరిచంద్రుడి వంశంలో పుట్టాం. ఆయన తర్వాత కేసీఆర్ అన్నట్లు.. విద్యుత్ కొనుగోళ్ల మీద విచారణ అడిగారు. ప్రభుత్వం ఆమోదించింది. జస్టిస్ నర్సింహారెడ్డిని నియమించడం జరిగింది. మాజీ సీఎం, మాజీ మంత్రులను విచారణకు వచ్చి వాదనని వినిపించే ప్రయత్నం చేశారు. సుప్రీం కోర్టు కమిషన్ కొనసాగించల్సిందే అని.. చైర్మన్‌ను మార్చండి అని సూచించింది. ఇవ్వాళ సాయంత్రం విద్యుత్ కమిషన్ కొత్త చైర్మన్‌ను నియమిస్తాం" అని ముఖ్యమంత్రి అన్నారు.తెలంగాణ జనాభా ప్రకారం ఆస్తులు.. అప్పుల పంపకం జరిగిందన్నారు. ఛత్తీస్గఢ్, జార?ండ్ ఏర్పాటు సమయంలో 2లో



## గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో
### సీఎం రేవంత్‌రెడ్డి భేటీ



**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌ను రాజ్‌భవన్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. తాజాగా మహారాష్ట్రకు గవర్నర్‌గా సీపీ 2లో


## సభకు రానప్పుడు కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా ఎందుకు?



**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
గత ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని అప్పుల్లోకి నెట్టేసిందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.అప్పుల నుంచి విద్యుత్ రంగాన్ని బయటకు తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. సీఎంపై మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి విమర్శలు సరికాదన్నారు."గత ప్రభుత్వ తప్పులు ప్రజలకు చెప్పాల్సిన బాధ్యత మాపై ఉంది. భారాస ప్రభుత్వం విద్యుత్ రంగాన్ని నిర్వీర్యం చేసింది. రాష్ట్ర విభజన సమయంలో తెలంగాణకు అదనపు విద్యుత్‌ను యూపీఏ ప్రభుత్వం కేటాయించింది. జనాభా ప్రాతిపదికన కాకుండా రాష్ట్ర అవసరాల మేరకు విద్యుత్ కేటాయించారు. కేసీఆర్ సభకు వచ్చి మాట్లాడాలని కోరుతున్నాం. కేసీఆర్ 2లో




**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల స్కామ్‌పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం) నిర్ణయించింది.ఈ కుంభకోణంలో ఇప్పటికే ఐదు మందిపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఆధారాలను సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారులు కార్యకలాపాల వివరాలను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు.కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను కూడా పక్కదారి పట్టినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్‌కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని.. ఆ గ్రూప్‌లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణా బేవరెజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ ట్యాక్స్‌కు వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం. మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు 2లో



## తెలంగాణ కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..



**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైన విషయం తెలిసిందే. ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు.హైకోర్టు చీఫ్ జస్టిస్ 2లో

## ఘనంగా లాల్ దర్వాజ్ బోనాలు..
### అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఆడబిడ్డలు



**రొమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్**
యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని.. ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. ఇంటిల్లిపాది సల్లంగా చూడు తల్లి.. అంటూ.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు.భాగ్యనగరంలో లాల్ దర్వాజ్ బోనాల ఉత్సవాలు వైభవంగా జరిగాయి. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుదరువులతో సిటీ బస్తీలన్నీ దద్దరిల్లాయి. ప్రతిష్టాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయానికి భక్తులు పోటెత్తారు.హైదరాబాద్‌లో లాల్ 2లో

## అసెంబ్లీలో వాడీవేడి చర్చ.. కోమటిరెడ్డి - జగదీశ్ రెడ్డి సవాల్



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూలై 2024





## తెలంగాణలో రెండో విడత రైతు రుణమాఫీ ఎప్పుడంటే..

మొదటిపేజి తరువాయి

ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. రేపే(మంగళవారం) రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వానికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. తొలి విడతలో ఇలా...మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్ధిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్ధిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

## గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ

మొదటిపేజి తరువాయి

రాధా కృష్ణన్‌ను నియమిస్తూ రాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు.ఆయన త్వరలోబాధ్యతలను స్వీకరించనున్నారు. సీపీ రాధాకృష్ణన్ స్థానంలో తెలంగాణ కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులయ్యారు. మరో రెండు రోజుల్లో జిష్ణు దేవ్ వర్మ ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ఈ క్రమంలో ప్రస్తుత గవర్నర్ సీపీ రాధాకృష్ణన్‌తో రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. అనంతరం అసెంబ్లీ సమావేశాలకు బయలుదేరి వెళ్లారు. తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఐదో రోజు కొనసాగుతున్నాయి. శాసనసభలో విద్యుత్ రంగంపై చర్చలో భాగంగా గత బీఆర్ఎస్ సర్కార్, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం మాట్లాడుతూ..."సీఎం రేవంత్ రెడ్డి మాజీ మంత్రి ఆవేదన చూస్తుంటే.. ఆల్రెడీ చర్లపల్లి జైలులో అన్నట్లు ఉంది. ఈ సభ్యుడు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పలు అంశాలు ప్రస్తావించారు. సత్య హరిచంద్రుడి వంశంలో పుట్టాం....

## విద్యుత్ కొనుగోళ్లపై సభలో నిప్పులు చెరిగిన సీఎం రేవంత్

మొదటిపేజి తరువాయి

ఉత్పత్తి చేసే సంస్థలు కొత్త రాష్ట్రంలో.. వినియోగం మహారాష్ట్రకు వెళ్ళడంతో తీవ్ర సంక్షోభం ఎదుర్కొందన్నారు. మాజీ సీఎం అసెంబ్లీలో కట్టే పట్టుకొని విద్యుత్ సంక్షోభం ఎదుర్కొంటుంది అని చెప్పారని గుర్తుచేశారు. జైపాల్ రెడ్డి ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా.. వినియోగం ప్రాతిపదికన విభజన జరగాలని అలా అయితే తెలంగాణ ఇబ్బంది ఉండదు అని చెప్పారన్నారు. విభజన చట్టంలో, బిల్లులో లేని.. స్పీకింగ్ ఆర్డర్ జైపాల్ రెడ్డి విద్యుత్‌కు సంబంధించిన ఇప్పించడం జరిగిందన్నారు. జైపాల్ రెడ్డి కృషితో 53.64 శాతం తెలంగాణకు విద్యుత్ వాటా ఇప్పించారన్నారు. "ఇక్కడ ఉన్న పికుడుగాడు ఇవ్వడు అది చేయలేదు" అని విమర్శించారు. కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టిస్తున్నారు అని...తాను తెలుగు దేశంలో ఉన్నప్పుడు వాస్తవాలను వివరించడం జరిగిందన్నారు. మార్షల్‌తో తనను బయట పడేయించారని ఆనాటి విషయాలను గుర్తుచేశారు.తెలంగాణను విద్యుత్ సంక్షోభం నుంచి జైపాల్ రెడ్డి, సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ బయట పడేశారన్నారు. ఏడు వేల యూనిట్ల ఉత్పత్తి నుంచి 19 వేల ఉత్పత్తి చేశామని సిగ్గు లేకుండా చెబుతున్నారన్నారు. ప్రైవేటు వ్యక్తులు ఏర్పాటు చేస్తే.. ప్రభుత్వానికి రూపాయి ఖర్చు లేకుండా ఏర్పాటు జరిగిందన్నారు. ప్రభుత్వం నుంచి ప్రభుత్వం ఒప్పందాలు జరిగితే కమిషన్‌లు ఎలా వస్తాయి అంటున్నారన్నారు. ఎక్కడ నొక్కారు.. ఎక్కడ పొక్కారు అనేది తెలుసన్నారు. విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది పర్యవేక్షణలో ప్రాజెక్టుల నిర్మాణం జరుగుతుందన్నారు. తెలివితో డైరెక్ట్‌గా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు ఇచ్చారన్నారు. విచారణకు ఇస్తే.. ఎందుకు గుండెలు గుద్దుకుంటున్నారు.. బాధపడుతున్నారని ప్రశ్నించారు. సివిల్ కాంట్రాక్టులు అన్ని వీళ్ళ బినామీలకు ఇచ్చారని విమర్శించారు. కంకర నుంచి సెక్యూరిటీ గార్డుల వరకు.. వీళ్ళ సంబంధీకులకు కట్టబెట్టారని ఆరోపించారు. 2400 మెగా వట్ల విద్యుత్‌కు టెండర్లు పిలుస్తే.. బీహెచ్ఈఎల్ ఇతర కంపెనీలు పాల్గొన్నాయన్నారు. అదే తేదీ జార?ండ్‌లో 18 శాతం తక్కువకు 2400 వందల మెగా వాట్ల ఉత్పత్తికి ఒప్పందం కుదుర్చుకుందన్నారు. రాష్ట్రాన్ని ఎలా దోచుకోవచ్చు.. అనేది వాళ్ళు, వాళ్ళ గురువు చేసి చూపెట్టారన్నారు. సబ్ క్రిటికల్‌లో విద్యుత్ తక్కువ.. బూడిద ఎక్కువ వస్తుందన్నారు. సూపర్ క్రిటికల్‌లో విద్యుత్ ఎక్కువ.. బూడిద తక్కువ వస్తుంది అని మన్మోహన్ సింగ్ పక్కాగా చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలో పేర్కొన్నారు.

## సభకు రానప్పుడు కేసీఆర్‌కు ప్రతిపక్ష హొదా ఎందుకు?: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

మొదటిపేజి తరువాయి

సభకు ఎందుకు రావట్లేదని అడిగితే.. కేసీఆర్‌తో మాట్లాడే స్థాయి మాది కాదన్నారు. సభకు రానప్పుడు ఆయనకు ప్రతిపక్ష హొదా ఎందుకు? ప్రతిపక్ష నేత హొదా కేసీఆర్ కాకుండా వేరేవారు తీసుకోవచ్చు కదా? విద్యుత్ అవకతవకలపై కమిషన్ వేసి దర్యాప్తు చేస్తున్నాం. యాదాద్రి పవర్ ప్లాంట్ లాభదాయకం కాదని 2018లోనే చెప్పాను. ఈ ప్లాంట్ పూర్తయ్యేందుకు అదనంగా రూ.11 వేల కోట్లు ఖర్చు పెట్టాలి. డబ్బులు పోయినా యాదాద్రి పవర్ ప్లాంట్ పూర్తికాలేదు. రామగుండంలో పవర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని విభజన చట్టంలో ఉంది. అక్కడ కాకుండా యాదాద్రిలో ఎందుకు నిర్మించారు?" అని కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి విమర్శించారు.జగదీశ్‌రెడ్డి, కోమటిరెడ్డి సవాల్.. విద్యుత్ అంశంపై శాసనసభలో వాడీవేడి చర్చ సాగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. జగదీశ్‌రెడ్డి పలు హత్య కేసుల్లో నిందితుడని ఆరోపించారు. దొంగతనం కేసులోనూ నిందితుడన్నారు. ఆయన్ను ఏడాది పాటు నల్గొండ నుంచి బహిష్కరించారని పేర్కొన్నారు. ఈక్రమంలో జగదీశ్‌రెడ్డి స్పందించారు. కోమటిరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటి నిజం కాదని తెలిపారు. వాటిని నిరూపిస్తే సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతానన్నారు. నిరూపించకపోతే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎం రేవంత్‌రెడ్డి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జగదీశ్‌రెడ్డి సవాల్‌ను స్వీకరిస్తున్నట్లు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. ఆయనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తానని పేర్కొన్నారు. నిరూపించకపోతే మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానన్నారు. అనంతరం జగదీశ్‌రెడ్డి మాట్లాడుతూ.. తనపై మూడు కేసులు పెట్టారన్నారు. కాంగ్రెస్ పెట్టిన మూడు కేసుల్లో కోర్టులు తనను నిర్దోషిగా తేల్చాయన్నారు. తనపై చేసిన ఆరోపణలు నిజమైతే రాజీనామా చేస్తానన్నారు.

# అసెంబ్లీలో వాడీవేడి చర్చ.. కోమటిరెడ్డి - జగదీశ్ రెడ్డి సవాల్

రోమింగ్ న్యూస్ ప్రతినిధి- హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీలో విద్యుత్ అంశంపై వాడీ వేడి చర్చ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మధ్య సవాల్, ప్రతిసవాళ్ల పర్వం చోటుచేసుకుంది. 'జగదీశ్ రెడ్డి గతంలో పలు హత్య కేసుల్లో నిందితుడు. దొంగతనం కేసులోనూ ఆయన నిందితుడు. జగదీశ్వర్ రెడ్డిని ఏడాది పాటు నల్గొండ నుంచి బహిష్కరించారు" అని కోమటిరెడ్డి వ్యాఖ్యానించగా.. జగదీశ్వర్ రెడ్డి స్పందించారు. "కోమటిరెడ్డి చేసిన ఆరోపణల్లో ఏ ఒక్కటీ నిజం కాదు.. నిరూపిస్తే సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి వెళ్లిపోతా. ఒకవేళ ఆరోపణలు నిరూపించకపోతే కోమటిరెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి" అని సవాల్ చేశారు. దీంతో జగదీశ్వర్ రెడ్డి సవాల్‌ని స్వీకరిస్తున్నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రతి సవాల్ చేశారు. జగదీశ్వర్ రెడ్డిపై చేసిన ఆరోపణల్ని నిరూపిస్తానన్నారు. నిరూపించకపోతే తన మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 'నాపైన ఒకటి కాదు.. మూడు హత్య కేసులు పెట్టారు. కాంగ్రెస్ పెట్టిన మూడు కేసుల్లో కోర్టులు నన్ను నిర్దోషిగా తేల్చాయి. వాళ్లు చెప్పిన కేసులపై హౌస్ కమిటీ వేయండి. నాపై ఆరోపణలు నిజమైతే రాజీనామా చేస్తా. నేను మాట్లాడితే సీఎం భుజాలు ఎందుకు తడుముకొంటున్నారు. మా నాయకుడు కేసీఆర్ హరిశ్చంద్రుడే. చంద్రుడి సంచులు మోసి జైలుకు వెళ్లింది ఆయనే.. విద్యుత్ కోతలపై ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారు. విద్యుత్ కోతలపై పత్రికల్లోనూ వార్తలు వస్తున్నాయి" అంటూ జగదీశ్వర్ రెడ్డి చేసిన పలు వ్యాఖ్యల్ని రికార్డుల నుం తొలగిస్తున్నట్లు స్పీకర్ తెలిపారు. విద్యుత్‌పైనే కాదు సింగరేణి సమస్యలపైనా మాట్లాడాలని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. "సింగరేణికి ప్రభుత్వం నుంచి రూ.21వేల కోట్లు రావాలి. సింగరేణిలో జరిగిన అవకతవకలను బయటపెట్టాలి. విద్యుత్, సింగరేణిని కలిపి విచారణ చేపట్టాలి. విద్యుత్ ప్లాంట్లలో సబ్ క్రిటికల్ టెక్నాలజీకి వెళ్లడం వెనుక మతలబు ఏంటో?సింగరేణిని, కార్మికులను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉంది. ఒక సమగ్రమైన ఆలోచనా విధానంతో ప్రభుత్వం ముందుకు వెళ్లాలి" అన్నారు.

## తెలంగాణ కొత్త గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ..

మొదటిపేజి తరువాయి

అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో సీపీ రాధాకృష్ణ ను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం రిలీవ్ కానున్నారు. రాధాకృష్ణ మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. రాధాకృష్ణన్ సహా మొత్తం 9 రాష్ట్రాలకు రాష్ట్రపతి గవర్నర్లను నియమించారు. ఇక రాధాకృష్ణ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చెప్పట్టనున్నారు.ఈ సందర్భంగా సోమవారం రాజ్ భవన్ )కు సీఎం రేవంత్ రెడ్డి , డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల "%ఎఱఅవషం, =వజఱవషం ఱ వీఎ్రాశీవవఎం%" పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ.

## ఘనంగా లాల్ దర్వాజ్ బోనాలు.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్న ఆడబిడ్డలు

మొదటిపేజి తరువాయి

దర్వాజా బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి కోసం ప్రత్యేక ఘటం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను చెలించుకుంటున్నారు. మహంకాళి అమ్మవారికి బోనాలను భక్తులు సమర్పించారు. లాల్ దర్వాజా ఆలయం దగర ఐదు క్యూలైనలో భక్తులు బారులు తీరారు. బోనాలు తెచ్చే మహిళలకు 2 ప్రత్యేక లైను ఏర్పాటు చేశారు. 23 ప్రధాన ఆలయాలో బోనాల జాతర ఘనంగా కొనసాగుతోంది. . బోనాల సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోసం అన్నదానాలకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయాలన్నింటిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి..మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భారతమాత అమ్మవారి ఆలయం, మీరాలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయంతోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు సమర్పించారు. హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారికి మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లతో కలిసి పట్టు వస్త్రాలు అందించారు.మీరాలం మండి మహంకాళేశ్వర అమ్మవారికి మంత్రి జూపల్లి కృష్ణారావు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింహవాహిని అమ్మవారికి మంత్రులు శ్రీధర్‌బాబుతోపాటు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, లాల్‌దర్వాజా, మేకలబండ ప్రాంతంలో కొలువుదీరిన నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు అక్కన్న మాదన్న, సింహవాహిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## 'అగ్నిపథ్'పై రాహుల్ వర్సెస్ రాజ్‌నాథ్

మొదటిపేజి తరువాయి


దేశ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశమైన 'అగ్నిపథ్' పథకాన్ని రాహుల్ గాంధీ తప్పుదోవ పట్టిస్తున్నారని రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.ఇదే అంశంపై పార్లమెంటులో ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నాట్టు తెలిపారు. మరోవైపు బడ్జెట్‌పైనా విపక్ష నేత అపోహలు వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, దీనిపై కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ వివరణ ఇస్తారని అన్నారు."దేశ సరిహద్దు రక్షణలో జవాన్లు నిమగ్నమై ఉంటారు. జాతీయ భద్రతకు సంబంధించి సున్నితమైన అంశమిది. అగ్నివీర్ సమస్యపై దేశాన్ని తప్పుదోవపట్టించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. స్పీకర్ అవకాశం ఇచ్చినప్పుడు ఓ ప్రకటన చేసేందుకు సిద్ధంగా ఉన్నా" అని తెలిపారు.ఇన్సూరెన్స్ మాత్రమే..ప్రాణాలు కోల్పోయిన అగ్నివీర్‌లకు ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం అంశాన్ని రాహుల్ గాంధీ మరోసారి లేవనెత్తారు. అమరులైన అగ్నివీరుల కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని రక్షణశాఖ మంత్రి చెప్పారని గుర్తుచేశారు. అయితే, ప్రభుత్వం పరిహారం ఇవ్వడం లేదని, అది కేవలం ఇన్సూరెన్స్ మాత్రమేనని స్పష్టం చేశారు.

## జీఎస్టీ స్కామ్‌పై అసెంబ్లీలో చర్చ.. అరెస్టులు ఖాయమా?

మొదటిపేజి తరువాయి

గుర్తించారు. ఈ కేసులో మరికొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో చర్చ తర్వాత అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌పై సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ -5 నిందితుడిగా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సీఎస్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుపై కేసు నమోదు అయ్యింది. సీసీఎస్‌లో కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కనూరి ఫిర్యాదు మేరకు కేసు ఫైల్ అయ్యింది. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణల వచ్చాయి. నకిలీ ఇన్వైస్‌లు సృష్టించి నిందితుడు మోసాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదాపు 75 కంపెనీలు అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. లబ్ధి పొందిన కంపెనీల జాబితాలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఫోరెన్సిక్ అడిట్‌లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. మాజీ సీఎస్ సోమేష్ సూచనలతోనే సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్ పాల్పడ్డ నిందితులపై ఐపీసీ 406,409,120?- ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. త్వరలో అధికారులకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

## సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేస్తాం: హరీశ్‌రావు



హైదరాబాద్: సీఎం రేవంత్‌రెడ్డి... మూడు సమావేశాల్లోనూ సభను తప్పుదోవ పట్టించారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వం డిఫెన్స్‌లో పడగానే ఒక కాగితం తీసుకొచ్చి చర్చను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శిం చారు. గతంలో గోదావరి జలాలకు సంబంధించి విశ్రాంత ఇంజినీర్ల నివేదికను ప్రస్తావించారని, మేడిగడ్డ సాధ్యం కాదని వారు చెప్పలేదని అన్నారు. మీడియాతో ఇష్టాగోష్టిలో ఆయన మాట్లాడుతూ.. " మేడిగడ్డ నుంచి నేరుగా ఎల్లంపల్లికి నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారు. సీఎం ఉద్దేశపూర్వకంగా కొన్ని మాత్రమే చదివి మిగతా వాటిని విస్మరిస్తున్నారు. విద్యుత్ మీటర్ల విషయంలో సీఎం మూడు పదాలు ఎగరగొట్టి చదివారు. సీఎంపై సభా హక్కుల ఉల్లంఘన కింద ఫిర్యాదు చేస్తాం. పోతిరెడ్డిపాడు విషయంలోనూ సభను సీఎం తప్పుదోవ పట్టించారు. తెలంగాణ ప్రయోజనాల కోసమే వైఎస్ మంత్రి వర్గం నుంచి అప్పట్లో తప్పుకొన్నాం. పదవుల కోసం పాకులాడేది రేవంత్‌రెడ్డే.. మేం కాదు. నిజాయితీ ఉంటే ఎల్ఆర్ఎస్ ఉచితంగా చేయాలని అసెంబ్లీలో డిమాండ్ చేశాను. అమరవీరులను కించపరిచేలా రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు. భారాస ఎప్పటికీ పోదు.. తప్పకుండా మళ్లీ వస్తుంది. అసలైన కాంగ్రెస్ నేతలు వీహెచ్ లాంటి వాళ్లు పక్కకు పోయారు. 30 లక్షల ఎకరాలకు రైతు భరోసా సాయం రాదు. డిసెంబర్ 9 తర్వాత రైతులపై వడ్డీ భారం వేస్తున్నారు. గతంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం రూ. 20వేల కోట్లు చెల్లింపులు చేశాం. ప్రతినెలా రూ.200-300 కోట్ల వరకు చెల్లింపులు చేస్తూ వచ్చాం. కాంగ్రెస్ ప్రభుత్వం గత 8 నెలల్లో ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు" అని హరీశ్‌రావు అన్నారు. సోమవారం 19 పద్దులపై 17 కోత తీర్మానాలను హరీశ్‌రావు ప్రతిపాదించారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యం, మనవూరు- మనబడి పనులు నిలిపివేయడం, రెండో విడత గొర్రెల పంపిణీ చేపట్టకపోవడం, ఆర్టీసీ విలీనం అపాయింట్ డే ప్రకటించకపోవడం, శాంతిభద్రతల నిర్వహణలో వైఫల్యం, హత్యలు, ట్రాఫిక్ వైఫల్యం, సోమ్ డిస్టిలరీస్, బూమ్ బూమ్ బీర్లు, గ్రామాలు, పట్టణాలకు నిధులు ఇవ్వకపోవడం, ఐదు డీఏలు ఇవ్వకపోవడం, కేసీఆర్ కిట్ల పథకం నిలిపివేత తదితర అంశాలపై కోత తీర్మానాలను ప్రతిపాదించారు.

## మూడో దేశం జోక్యం అక్కర్లేదు

### చైనాతో సరిహద్దు వివాదంపై జైశంకర్



టోక్యో: భారత్-చైనా మధ్య సంబంధాలు మెరుగ్గా లేవని కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రి ఎస్. జైశంకర్ తెలిపారు. అయితే, ఈ సమస్యను తామే పరిష్కరించుకోగలమని, ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదని వెల్లడించారు. క్వాడ్ దేశాల విదేశాంగ మంత్రుల స్థాయి సదస్సు నిమిత్తం జపాన్ పర్యటనలో ఉన్న ఆయన.. టోక్యోలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా చైనాతో సరిహద్దు వివాదం అంశాన్ని ప్రస్తావించారు.

"అవును మాకు సమస్య ఉంది. ఇది మా దేశాల మధ్య వివాదం. దీన్ని చర్చించుకుని పరిష్కారం కనుగొనడం మా ఇద్దరి బాధ్యత. భారత్, చైనా రెండు పెద్ద దేశాలు. మా మధ్య సంబంధాలు.. ప్రపంచంలోని ఇతర ప్రాంతాలపై ఏదో ఒక రకంగా ప్రభావం చూపుతాయి. అందువల్ల ఇతర దేశాలు ఈ అంశంపై ఆసక్తి చూపడం సహజమే. అయితే దీని పరిష్కారానికి ఇతర దేశాల వైపు చూడట్లేదు. ఇందులో మూడో దేశం ప్రమేయం అక్కర్లేదు" అని జైశంకర్ స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఇటీవల చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీతో తన భేటీని జైశంకర్ గుర్తుచేసుకున్నారు. సరిహద్దుల్లో బలగాల ఉపసంహరణ ప్రక్రియను పూర్తి చేయడంతో పాటు ప్రతిష్టంభన తొలగించేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేసేందుకు అంగీకారం తెలిపినట్లు చెప్పారు. సరిహద్దుల్లో శాంతి స్థాపన జరిగే వరకు చైనాతో సంబంధాలు సాధారణ స్థితికి రావని పునరుద్ఘాటించారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూలై 2024





## అభివృద్ధి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్



**భువనగిరి ,జూలై29(రోమింగ్ న్యూస్)**

మన వార్డుకు మన చైర్మన్, డయల్ యువర్ చైర్మన్ కార్యక్రమంలో వచ్చిన విజ్ఞప్తుల మేరకు పలు వార్డులలో అభివృద్ధి పనులను సోమవారం మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలోని అన్ని వార్డులకు కలిపి సి.సి. రోడ్డు, డ్రైన్ నిర్వహణ పనుల నిమిత్తం రూ. 20.00 లక్షలు, జనరల్ ఫండ్ నిధులు కేటాయించడం జరిగిందన్నారు. స్థానిక 15, 28, 30వ వార్డులలో సి.సి. రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు ప్రారంభించిన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాజీయ రహమాన్, కైరంకొండ వేంకటేశ్, మొహమ్మద్ ఖాజా అజీముద్దీన్, నాయకులు మొహమాద్ సలావుద్దీన్, పోలిశెట్టి అనిల్, సాయి కిరణ్, సన్నీ, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్, కైరంకొండ రాజు, గౌస్, శెట్టి బాలయ్య యాదవ్, వార్డు ప్రజలు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్టి బాల బాలికల హాస్టల్లో సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలి



**భువనగిరి,జూలై29(రోమింగ్ న్యూస్)**

జిల్లా కేంద్రంలోని గిరిజన బాల బాలికల హాస్టల్లో సమస్యలపై అధికారులు చర్యలు తీసుకోవాలి బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అజ్మీరా కిషన్ నాయక్ డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో ప్రభుత్వ గిరిజన బాల బాలికల వసతి గృహాలను సందర్శించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి పట్టణంలో గిరిజన బాల బాలికల హాస్టల్లో డంపింగ్ యార్డ్ లేకుండా డంపింగ్ లేకపోవడం వల్ల విద్యార్థి విద్యార్థులు విషజరాల భారీన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా జాతీయ రహదారి కింద ఉన్న డ్రైనేజీ మోరి లో నుండి ఎల్లమ్మ గుడి వద్ద వచ్చే భక్తులు కోళ్లను మేకలను మొక్కులు చెల్లించే క్రమంలో తద్వారా వచ్చే రక్తం, చర్మం మురికి మొత్తం గిరిజన బాలుల హాస్టల్లోకి చేరడంతో దోమలు, పందులు, ఈగలతో దుర్వాసన రావడంతో పాటు అనేక విష జ్వరాలు విద్యార్థి విద్యార్థులకు మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ సీజనల్ వ్యాధులు రావడం జరుగుతోందన్నారు. సమస్య వల్ల విద్యార్థులు చదువుకోలేకపోతున్నారని సమస్యలపై వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, డిటిడిఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రాజు నాయక్, ఉపాధ్యక్షులు భానోత్ శంకర్ నాయక్, అశోక్ నాయక్, బానోత్ బిచ్చా నాయక్, భానోత్ శీను నాయక్ పాల్గొన్నారు.

## బీఆర్ఎఓయూలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం

**భువనగిరి,జూలై29(రోమింగ్ న్యూస్)**

డాక్టర్ బీ ఆర్ అంబేడ్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయ(బీఆర్ఎఓయూ) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు శ్రీ లక్ష్మీనరసింహ డిగ్రీ కళాశాల భువనగిరి లెర్నింగ్ సపోర్టు సెంటర్ కో ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ తెలిపారు. బీఎస్సీలో ప్రవేశానికి ఇంటర్ లో సైన్స్, మాథ్స్ గ్రూప్ అభ్యర్థులు అర్హులని, పదో తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు కూడా అర్హులేనని, ఇంటర్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్, సోసైటీ విద్యార్హత కలిగిన వారు కూడా అర్హులేనని తెలిపారు. విద్యార్హతలు, ఫీజుల వివరాలు వెబ్సైట్ లో పొందుపర్చారని సూచించారు. ద్వితీయ, తృ తీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు కూడా ట్యూషన్ ఫీజును చెల్లించాలని, ఆగస్టు 18లోపు ట్యూషన్ ఫీజును ఆన్లైన్లో చెల్లించాలన్నారు. పూర్తి సమాచరం కోసం సెల్ 9000590545 నంబర్ ను సంప్రదించాలని కోరారు.

## పచ్చల కట్ట సోమేశ్వారాలయం ప్రత్యేక పూజలు......



**భువనగిరి,జూలై29(రోమింగ్ న్యూస్)**

భువనగిరి పట్టణం లోని పచ్చల కట్ట సోమేశ్వారాలయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి అలంకరణ చేసారు. ఈ సందర్భంగా ప్రతి సోమవారం ప్రత్యేక పూజలు భాగంగా ఈ సోమవారం కూడ అన్న దాన కార్యక్రమం నిర్వహించారు. అని ఆలయ కమిటీ అధ్యక్షులు కాలేరు లక్ష్మణ్ తెలిపారు. ఈ కార్యక్రమం ఆలయ కమిటీ సభ్యులు నాగరాజు పంతులు, కొల్లారి రాజు పాల్గొన్నారు.

## మెరుగైన సేవలు అందించడానికి
# అధ్యయనాలు తోడ్పడుతాయి

**: జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్**




**భువనగిరి,జూలై29(రోమింగ్ న్యూస్)**

గ్రామస్థాయి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలులో ఇంకా మెరుగైన సేవలు అందించడానికి అధ్యయనాలు తోడ్పడుతాయని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్ తెలిపారు.సోమవారం సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీసెస్ సంబంధించి 24 మంది అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లు గ్రామ సందర్శన కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వారికి జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.ఏ. కృష్ణన్ జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల ద్వారా అమలు చేయబడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వారికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఆయన వివరించారు. గ్రామాలలో ప్రజలకు మరింత చేరువగా, వేగంగా అభివృద్ధి కార్యక్రమాల అమలుకు ఇలాంటి అధ్యయన కార్యక్రమాలు చాలా ఉపకరిస్తాయని అన్నారు. సోమవారం నుండి ఆగస్టు 2వ తేదీ వరకు ఐదు రోజులపాటు జిల్లాలోని తుర్కపల్లి మండలం ధర్మారం, రాజపేట మండలం దూది వెంకటాపురం, యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్, మోట కొండూరు మండలం వరటూరు, రామన్నపేట మండలం ఇస్కిళ్ల గ్రామాలలో గ్రామానికి ఐదుగురు సభ్యులు చొప్పున ఐదు రోజులపాటు క్షేత్రస్థాయిలో అధ్యయనాన్ని కొనసాగిస్తుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అమలు చేయబడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఐదు రోజులపాటు సెంట్రల్ సెక్రటేరియట్ సర్వీస్ అధికారులు అధ్యయనం చేస్తారు. గ్రామ పంచాయితీ, పౌర- కేంద్రీకృత విలువలను పెంపొందించడంపై, సామాజిక, గ్రామీణ సమాజ గతిశీలతను ప్రత్యక్షంగా అర్థం చేసుకోవడం, సాధారణ వ్యాధులను విశ్లేషించడానికి, వాటిపై గ్రామస్తులలో అవగాహన చేపట్టడం ఇందులో భాగం. గ్రామాలలో నిర్వహించబడుతున్న అభివృద్ధి కార్యకలాపాలు, వివిధ ప్రాసెసింగ్ యూనిట్లను, గ్రామీణాభివృద్ధికి సంబంధించిన విధానాలు, కార్యక్రమాలు తెలుసుకోవడం. స్థానిక అవసరాలు, అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించడం, అంచనా వేయడం, సమర్థవంతమైన కమ్యూనికేషన్, సహకారాన్ని సులభతరం చేయడానికి గ్రామస్తులతో సాన్నిహిత్యం పెంచుకోవడం. గ్రామాల అవసరాలకు అనుగుణంగా వృత్తిపరమైన నైపుణ్యాలు, దానికి కావలసిన వనరులను తెలుసుకోవడం. విభిన్న గ్రామీణ సంస్కృతి, జనాభా, వారి జీవనోపాధుల పట్ల, గ్రామీణ సమాజాలు ఎదుర్కొంటున్న నిజ జీవిత సమస్యలను పరిష్కరించడానికి, ఆచరణాత్మక దృశ్యాలలో సైద్ధాంతిక పరిజ్ఞానాన్ని వర్తింపజేయడానికి కావలసిన వనరులపై దృష్టి పెట్టడం. గ్రామీణ పాలనపై సమగ్ర దృక్పథాన్ని పెంపొందించడం, కలుపుగోలుతనం, సుస్థిరత, సమాజ భాగస్వామ్య సూత్రాలపై ఆచరణ. గ్రామీణ ప్రజలు, ముఖ్యంగా దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ప్రజలు, భూమిలేని కూలీలకు సంబంధించి ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులను గుర్తించడం. సామాజిక - ఆర్థిక, రాజకీయ కార్యకలాపాలలో మహిళల భాగస్వామ్య స్థాయిని గుర్తించి వివరించడం. అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వేతర సంస్థల కార్యాచరణ ఫలితంగా ప్రజల జీవన నాణ్యత పరంగా గ్రామంలో సంభవించిన మార్పులను విశ్లేషించడం ఈ అధ్యయనం ఉద్దేశ్యం.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో శోభారాణి, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ ప్రతినిధి పి.వెంకటేశ్వర్లు, జిల్లా భూగర్భ జల శాఖ అధికారి జ్యోతి కుమార్, ఇ.డి. ఎస్.సీ. కార్పొరేషన్ శ్యాంసుందర్, జిల్లా ఎస్.సీ. అభివృద్ధి అధికారి జయపాల్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, జిల్లా సహకార శాఖ అధికారి ప్రవీణ్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డి.ఆర్.డి.ఓ. సురేష్, మండల అభివృద్ధి అధికారులు, ఏ.పి.డి.లు, పాల్గొన్నారు.



## ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా పెరిగిన
# హాస్పిటల్ కార్మికుల వేతనాలు..

**జీవో నే-60 ప్రకారం వేతనాలు చెల్లించాలని నిరవధిక సమ్మె.. ఉదయం నుండి జిల్లా హాస్పిటల్ లో నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు..**

**భువనగిరి,జూలై29(రోమింగ్ న్యూస్)**




భువనగిరి జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్, పేషెంట్ కేర్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, పెండింగ్ లో ఉన్న 3 నెలల జీతం వెంటనే ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిఓ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని పెండింగ్ లో ఉన్న 3నెలల వేతనం చెల్లించాలని శానిటేషన్ సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులు తమ విధులను బహిష్కరించి నిరవధిక సమ్మె నిర్వహించారు. సమ్మెకు సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు మద్దత్తు తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 2022 జూన్ నెల నుండి రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 60 ప్రకారం పెంచిన కొత్త వేతనాలను ఆసుపత్రి కార్మికులు అందుకుంటున్నారని కానీ భువనగిరి జిల్లా ఆసుపత్రిలో మాత్రం అమలు కావడం లేదని విషయం జిల్లా కలెక్టర్, హాస్పిటల్ సూపరింటెండెంట్ దృష్టికి తీసుకెళ్లిన ఏలాంటి ప్రయోజనం లేనందున కార్మికులు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో నేటి నుండి నిరవధిక సమ్మె చేస్తున్నారని హాస్పిటల్ కార్మికుల సమస్య పరిష్కారం అయ్యేంతవరకు వారికి అండగా ఉంటామని ఆయన తెలిపారు.ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగా పెరిగిన వేతనాలు, సమ్మె విరమించిన కార్మికులు ఏఐటీయూసీ పోరాటాల ఫలితంగానే మెడికల్ కాంట్రాక్ట్ కార్మికులకు వేతనాలు పెరిగాయని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ తెలిపారు. జిల్లా హాస్పిటల్ లో పనిచేస్తున్న శానిటేషన్, సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు వేతనాలు పెంచాలని ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళనలు చేసి నేటినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు ఈ సందర్భంగా జిల్లా హాస్పిటల్ ఏవో మసూద్, టీవీటీ ఏజెన్సీ కాంట్రాక్టర్ ప్రతినిధి శ్రీనివాస్, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఇమ్రాన్ కార్మికులతో కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో కార్మికుల వేతనాలు 10,500కు పెంచుతామని, 3నెలల పెండింగ్ జీతాలు వెంటనే ఇస్తామని, అందరికీ ఈఎస్ఐ పిఎఫ్ సక్రమంగా చెల్లిస్తామని, 3 షిఫ్ట్ ల విధానాన్ని అమలు చేస్తామని, వేతనాలు ప్రతి నెల 5వ తేదీన చెల్లించుటకు ఒప్పందం కుదిరిందని ఆయన తెలిపారు. ఏఐటీయూసీ ఎల్లప్పుడూ కార్మికులకు అండగా ఉండి పోరాడుతుందని, కాంట్రాక్ట్ వ్యవస్థను రద్దుచేసి కార్మికులందరినీ రెగ్యులర్ చేసే వరకు భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తామని ఇమ్రాన్ తెలిపారు. సమ్మెకు ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరబోయిన మహేందర్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, జిల్లా కమిటీ సభ్యులు సామల భాస్కర్, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మి, గుండు వాణి, జేరిపోతుల కమలమ్మ, ఇస్తారమ్మ, సులోచన, నరసింహ, సోమనరసయ్య, కృష్ణ, సుగుణ, కృష్ణవేణి, లావణ్య, లలిత, భారతమ్మ, హేమలత, మహేందర్, స్వప్న, బాలరాజ్, నాగరాణి, లలిత, కిరణ్, విజయలక్ష్మి, రేణుక, శేఖర్, సంతోష్ పాల్గొన్నారు.

## ఐవిఎఫ్ అగ్ర నేతలకు ఆహ్వాన పత్రిక అందించిన డాక్టర్ వంగపల్లి

**యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్:**

వచ్చేనెల 9వ తారీకు న జరగబోయే కాచారం కైలాసపురంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలోని శ్రీశ్రీ లక్ష్మీనారాయణ కళ్యాణ మహోత్సవానికి రావాల్సిందిగా ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జాతీయ నేత గంజి రాజమౌళి గుప్తాకు మరియు ఐవీఎఫ్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పూర్వ తెలంగాణ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తాలకు ఆహ్వాన పత్రికలు అందించారు దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు భక్తి రత్న అవార్డు గ్రహీత డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ ఆర్యవైశ్యులలో దాదాపుగా ప్రతి ఒక్కరు తమ తమ ఉద్యోగ వ్యాపారాలలో నిమగ్నమై ఉంటున్న ఈ కాలంలో కూడా డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి శ్రీ రేణుక ఎల్లమ్మ, మరియు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయాల్లో పూజారిగా ఉంటూ పలువురికి భక్తి ప్రవచనాలు బోధిస్తు ఐవిఎఫ్ తెలంగాణ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్గా ఉండడం సంతోషకరమని వచ్చే నెల 9వ తారీఖున జరగబోయే శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ కళ్యాణం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి లక్ష పుష్పార్చన మరియు బోనాల పండుగ మహోత్సవానికి మమ్మల్ని ఆహ్వానించడం అమ్మవారు కృపాకటాక్షాలు కలగాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు ఐ వి ఎఫ్ నాయకులు పాల్గొన్నారు



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూలై 2024





# నేషనల్ కన్స్యూమర్ రైట్స్ కమిషన్ జిల్లా చైర్మన్‌గా సుదగాని ఉదయ్ కిరణ్





**భువనగిరి,జూలై29(రోమింగ్ న్యూస్)**
జాతీయ వినియోగదారుల హక్కుల కమిషన్ యాదాద్రి భువనగిరి జిల్లా చైర్మన్ గా ఆలేరు నియోజకవర్గానికి చెందిన సుదగాని ఉదయ్ కిరణ్ ను నియమిస్తూ హైదరాబాద్ లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో ఎన్సిఆర్సి జాతియ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఎల్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లు నియామకపు ఉత్తర్వులు అందచేశారు. ఈ సందర్భంగా ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ కొంత మంది స్వార్ధపరులు సొంత లాభం కోసం చిన్నపిల్లలు తాగే పాల దగ్గరి నుండి ప్రాణాపాయ పరిస్థితులలో అందించే ఔషధాల వరకు అన్నిటిని కల్తీచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, మరో వైపు కార్పోరేట్ కంపెనీలు, బడా వ్యాపార సంస్థలు, హొటళ్లు, రెస్టారెంట్ లు నిర్లక్ష్యంతో కాలం చెల్లిన నాణ్యత లేని వస్తువులను విక్రయిస్తున్నాయని ప్రతి రోజు పత్రికల్లో చూస్తూనే ఉన్నామని ఇలాంటి పరిస్థితులను అడ్డుకునేందుకు నేషనల్ కన్స్యూమర్ వైట్ కమిషన్ వినియోగదారులకు అండగా ఉంటుదని ఉదయ్ కిరణ్ తెలిపారు. చట్ట పరంగా తమ హక్కులను కాపాడుకునేందుకు అందరం కలిసికట్టుగా పోరాడి కల్తీభూతాన్ని తరిమి కోట్టాలని పిలుపు నిచ్చారు. తనకు ఈ బాధ్యతలను ఇచ్చిన ఎన్.సి.ఆర్.సి ఫౌండర్ ,జాతియ చైర్మన్ డాక్టర్ ఎం.వి.ఆర్ నాగేశ్వర రావు, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నలమాస శ్రీకాంత్ గౌడ్ లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



## శ్రీశైలం ప్రాజెక్టు మూడుగేట్ల ఎత్తివేత..

# సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు

**శ్రీశైలం, జూలై 29 ( రోమింగ్ న్యూస్ )**
ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానదికి వరద పోటెత్తుతున్నది. భారీ వరదలకు ఇప్పటికే ఆలమట్టి, జూరాల డ్యామ్‌లు నిండుకున్నాయి. దీంతో వరదను దిగువకు వదలగా.. శ్రీశైలానికి వరద నీరుపోటెత్తింది. శ్రీశైలం ప్రాజెక్టు మూడుగేట్ల ఎత్తివేత.. సాగర్ వైపు కృష్ణమ్మ పరుగులు శ్రీశైలం : ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణానదికి వరద పోటెత్తుతున్నది. భారీ వరదలకు ఇప్పటికే ఆలమట్టి, జూరాల డ్యామ్‌లు నిండుకున్నాయి. దీంతో వరదను దిగువకు వదలగా.. శ్రీశైలానికి వరద నీరుపో టెత్తింది.

ఈ క్రమంలో శ్రీశైలం జలాశయం అధికారులు సోమవారం మధ్యాహ్నం ప్రాజెక్టు మూడుగేట్లను ఎత్తివేశారు. ప్రాజెక్టుకు సంబంధించిన 6, 7, 8 గేట్లను పది అడుగుల మేర ఎత్తగా.. 81వేల క్యూసెక్కుల వరద స్పిల్‌వే మీదుగా నాగార్జున సాగర్ వైపు పరుగులు తీస్తున్నది.

డ్యామ్ మూడుగేట్లను కర్నూల్ చీఫ్ ఇంజినీర్ కబీర్ భాషా ఎత్తగా.. అంతకు ముందు అధికారులు కృష్ణమ్మకు అధికారులు పూజలు చేశారు. ప్రస్తుతం ఒక్కో గేట్ నుంచి 27వేల క్యూసెక్కుల నీరు దిగుకు వెళ్తున్నది.

## ఒక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో

# పదవీ స్వీకరణ వేడుక





**దిల్ సుక్ నగర్, రోమింగ్ న్యూస్:**
ఒక్ వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఆదివారం పదవీ స్వీకరణ వేడుకను నిర్వహించారు. పాఠశాల క్యాలెండర్‌లో ఒక ప్రధానమైన ఘటన. ఈ వేడుకలో కొత్తగా నియమితులైన హెడ్ బాయ్, హెడ్ గర్ల్, కెప్టెన్‌లు, వైస్ కెప్టెన్‌లు, మరియు స్వచ్ఛ భారత్ కెప్టెన్‌లు తమ ప్రమాణ స్వీకారం చేశారు. వీరి ప్రసంగాలలో, విద్యార్థి నాయకులు పాఠశాల సమాజం వారిపై ఉంచిన నమ్మకానికి గాఢమైన కృతజ్ఞతలు వ్యక్తం చేశారు. వారు తమ పాత్రలు మరియు బాధ్యతలకు సంబంధించిన తన నిబద్ధతను వివరించారు, పాఠశాలలో సానుకూల వాతావరణాన్ని పెంపొందించడంలో, విద్యా మెరుగుదలతో పాటుగా, ఇతరులకు ఆదర్శంగా నిలబడటానికి ప్రతిపాదించారు. హెడ్ బాయ్ మరియు హెడ్ గర్ల్, కెప్టెన్‌లు మరియు వైస్ కెప్టెన్‌లు, ఒక్వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ యొక్క విలువలు మరియు ప్రమాణాలను పాటించడానికి విద్యార్థులు మరియు సిబ్బందితో కలిసి పని చేయడానికి ప్రతిజ్ఞ చేశారు. వారి ప్రసంగాలు విధి పట్ల గాఢమైన భావం మరియు విద్యార్థుల సంక్షేమం మరియు నిరంతర అభివృద్ధి పట్ల దృష్టిని ప్రతిబింబించాయి.కొత్తగా నియమితులైన స్వచ్ఛ భారత్ కెప్టెన్‌లపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది, వీరు పాఠశాల ప్రాంగణంలో శుభ్రత మరియు పారిశుద్ధ్యం ప్రమోట్ చేయడానికి బాధ్యత వహిస్తారు. వారు క్రమం తప్పని శుభ్రత డ్రైవ్‌లను నిర్వహించడంలో, పారిశుద్ధ్య ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచడంలో మరియు పాఠశాల వాతావరణాన్ని శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉంచడంలో సహ విద్యార్థులను చురుకుగా పాల్గొనడానికి ప్రోత్సహించడంలో తమ నిబద్ధతను ప్రకటించారు.

వేడుక పాఠశాల vice chairman Dr lion komati reddy Gopal reddy నూతన నాయకులను అభినందించి, వారి కృషిని Oakwood International Schoolsలో అత్యుత్తమత మరియు సమగ్రత యొక్క ప్రేరణగా నిలిపే ప్రయత్నాల్లో అన్ని విద్యార్థులను మద్దతు ఇవ్వడానికి

## చౌటుప్పల్‌లో నల్లబెల్లి బలరామ్ సంస్కరణ సభ





**చౌటుప్పల్, రోమింగ్ న్యూస్:**
రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు మరియు సంఘం సీనియర్ సభ్యులు నల్లబెల్లి బలరాం సంస్మరణ సంతాప సభలో చౌటుప్పల్ నిర్వహించారు. తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సంఘు అధ్యక్ష కార్యదర్శులు కడారు రమేష్ బాబు, బొమ్మ కంటి బాలరాజు లు హాజరై మాట్లాడారు. ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు జి. జగన్మోహన్, కె.గోవర్ధన్ పి.నాగార్జున, ఎం . బలేశ్వర్ డి.అంజయ్య,, ఎ..గోవర్ధన్ , సంఘు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎల్..,అరుణమ్మ , తదితరులు పాల్గొన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూలై 2024




## చుక్కల భూముల వ్యవహారంలో అక్రమాలు గుర్తించాం: ఆర్పీ సిసోదియా



అమరావతి: అన్నమయ్య జిల్లా మదనపల్లె ఘటన కుట్రకోణంలోనే జరిగిందని.. సబ్ కలెక్టరేట్‌లో షార్ట్ సర్క్యూట్ జరిగే అవకాశం లేదని రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోదియా అన్నారు.అమరావతిలో ఆయన మీడియాతో మాట్లాడారు. "దస్త్రాల దహనం ఘటనపై వాచ్‌మెన్‌ను విచారించా. ఘటన జరిగిన 15 నిమిషాల్లోనే అగ్నిమాపక సిబ్బంది వచ్చారు. అప్పటికే సబ్ కలెక్టరేట్‌లో కిటికీలు, అద్దాలు పగిలిపోయాయి. రసాయనం వాడకుండా భారీగా మంటలు వచ్చే అవకాశం లేదు. కార్యాలయంలోకి మోటార్ ఆయిల్ తెచ్చి ఉంటారు. కార్యాలయంలో కొన్ని తప్పుడు దస్త్రాలు ఉన్నట్లు తెలిసింది. తహసీల్దార్ నివేదికలు, సంతకం ఫోర్జరీ చేసినట్లు తేలింది. చుక్కల భూముల వ్యవహారంలో అక్రమాలు జరిగినట్లు గుర్తించాం. చుక్కల భూముల్లో 14వేల ఎకరాలు ఒకేసారి ఫ్రీహోల్డ్ అయ్యాయి. ఈ భూములన్నీ ప్రైవేటు వ్యక్తులకే కట్టబెట్టారు" అన్నారు. సబ్‌కలెక్టర్ కార్యాలయంలో రెవెన్యూ దస్త్రాల దహనం కేసులో కొందరు అధికారులపై ప్రభుత్వం సస్పెన్షన్ వేటు వేసిన విషయం తెలిసిందే. పూర్వ ఆర్డీవో మురళి, ప్రస్తుత ఆర్డీవో హరిప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ గౌతమ్‌ను సస్పెండ్ చేస్తూ ఆర్పీ సిసోదియా సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

## పాముకాటుతో ఏటా 50 వేలమంది మృతి.. భారత్‌లోనే అత్యధికం: ఎంపీ



దేశంలో పాము కాటు మరణాలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఏటా దాదాపు 50 వేల మంది ఈ కారణంగానే మన దేశంలో ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పాముకాటు మరణాల్లో అత్యధికం భారత్‌లోనే చోటుచేసుకున్నట్లు లోక్‌సభలో భాజపా ఎంపీ రాజీవ్ ప్రతాప్ రూఢీ వెల్లడించారు. "ప్రతి ఏడాది మన దేశంలో 30-40 లక్షల మంది పాముకాటుకు గురవుతున్నారు. ఇందులో 50 వేల మంది చనిపోతున్నారు. ఇది ప్రపంచంలోనే అత్యధికం. ఇది ఎంతో ఆందోళన కలిగించే అంశం. ఇక బిహార్ పేదరికంతోపాటు.. ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా ఇబ్బందులు పడుతోంది" అని ఎంపీ రూఢీ లోక్‌సభలో ఈ అంశాన్ని లేవనెత్తారు. చాలా పాము కాటు మరణాలను నివారించవచ్చని.. వాతావరణ మార్పులు కూడా దీనిపై ప్రభావం చూపిస్తున్నాయని ఆయన వివరించారు. లోక్‌సభలో చర్చ సందర్భంగా పలువురు సభ్యులు లేవనెత్తిన అంశాలు..బీడీ కార్మికుల దుస్థితిపై వేలూరు ఎంపీ కథిర్ ఆనంద్ మాట్లాడారు. కేంద్రం నుంచి అందుతున్న నిధులు సరిపోవడం లేదని.. వారి వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు.అన్ని వైద్య ఖర్చులు కవర్ చేసేలా ఆయుష్మాన్ భారత్ పథకాన్ని తిరిగి సమీక్షించాలని కన్యాకుమారి ఎంపీ విజయ్ వసంత్ కోరారు.ఐసీడీఎస్ పథకంలో అవినీతి చోటుచేసుకుంటోందని.. నకిలీ లబ్ధిదారులపై చర్యలు తీసుకోవాలని బఠిండా ఎంపీ హర్‌సిమ్రత్ కౌర్ కోరారు.

## కవిత్వమంటే ఇష్టం..

### ఐఏఎస్ కావాలనేది ఆమె కల.. ఇంతలోనే..



ఆమెకు కవిత్వమంటే ఇష్టం.. కళాశాలలో జరిగే సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొనేది. ఇక ఐఏఎస్ కావాలన్నది ఆమె చిన్ననాటి కల..ఇంతలోనే విధికి ఆమెపై కన్నుకుట్టింది. వర్షం పడుతున్న రోజున లైబ్రరీలో చదువుకునేందుకు వెళ్లడమే ఆమె జీవితాన్ని బలిగొంది. ఆమే తాన్యా సోని.సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లో శనివారం రాత్రి ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి మృతి చెందిన ముగ్గురు విద్యార్థుల్లో తాన్యా సోని ఒకరు. బిహార్‌లోని ఔరంగాబాద్‌కు చెందిన తాన్యా.. ఉన్నత చదువుల కోసం దిల్లీ వెళ్లింది. పొలిటికల్ సైన్స్‌లో బ్యాచిలర్ డిగ్రీ పూర్తి కాగానే.. ఐఏఎస్ కోసం ప్రిపరేషన్ ప్రారంభించింది. యూపీఎస్సీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి, సివిల్ సర్వెంటుగా సేవలు అందించాలనేది ఆమె చిన్ననాటి కల."నెల రోజుల కిందటే సివిల్స్ శిక్షణలో చేరింది. మా కుటుంబం రైలులో లఖ్‌నవూ వెళుతుండగా ఈ దుర్వార్త అందింది. నాగ్‌పుర్‌లో రైలు దిగి విమానంలో దిల్లీకి చేరుకున్నాం. తాన్యా మృతదేహంతో ఇపుడు మా స్వరాష్ట్రమైన బిహార్‌కు బయలుదేరాం" అని తాన్య తండ్రి విజయ్‌కుమార్ కన్నీరు మున్నీరయ్యారు. ఆయన తెలంగాణలోని మంచిర్యాలలో సింగరేణి డీజీఎంగా పనిచేస్తున్నారు. "మా కుటుంబంలో ఆమె ఎంతో తెలివైన విద్యార్థి. అందరి కంటే చాలా చురుగ్గా ఉండేది. కవిత్వమంటే ఆమెకు చాలా ఇష్టం. డ్యాన్స్‌పై ఎంతో ఆసక్తి ఉంది. ఆమెకు మంచి భవిష్యత్ ఉందనుకున్నాం. ఇంతలోనే ఇలా జరిగిపోయింది" అని ఆమె కుటుంబ సభ్యులు వెల్లడించారు.పది రోజుల క్రితమే ఆమె తమతో కలిసి తన బర్త్‌డే వేడుకలను నిర్వహించుకుందని తాన్య స్నేహితులు చెప్పారు. ఎంతో ఉత్సాహంగా తమ మధ్య తిరిగేదని.. ఆమె మరణ వార్తను తాము జీర్ణించుకోలేకపోతున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం రాత్రి బేస్‌మెంట్‌లోని లైబ్రరీలో ఉన్న 20 మంది విద్యార్థుల్లో తాన్య ఒకరు. వరద ఒక్కసారిగా పోటెత్తడంతో వారంతా అందులో చిక్కుకు పోయారు. ముగ్గురు విద్యార్థులు మృతి చెందారు. ఈ ఘటన దేశవ్యాప్తంగా కలకలం సృష్టించింది. దుర్ఘటనపై విద్యార్థులు, పలు రాజకీయ పార్టీల నేతలు మండిపడ్డారు. కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లే తమ స్నేహితులు ప్రాణాలు కోల్పోయారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఘటన నేపథ్యంలో దిల్లీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. కాలువలకు అడ్డంగా ఉన్న అక్రమ కట్టడాలు కూల్చేందుకు బుల్డోజర్లను పంపించింది. డ్రైనేజీలను, కాలువలను ఆక్రమిస్తూ, వాటికి అడ్డంగా నిర్మించిన కట్టడాలను, పాత్‌వేలను బుల్డోజర్‌తో కూల్చివేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

## మరో పతకానికి చేరువలో షూటర్ మనూ భాకర్

ద



పారిస్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత షూటర్లు మెరుగైన ప్రదర్శన ఇస్తున్నారు. 10 మీటర్ల ఎయిర్ పిస్తోల్ మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో భారత షూటర్లు .. బ్రాంజ్ మెడల్ మ్యాచ్‌కు అర్హత సాధించారు. మనూ భాకర్, సరబ్‌జోత్ సింగ్ జోడి.. ఆ ఈవెంట్‌లో అర్హత సాధించింది. క్వాలిఫికేషన్ రౌండ్‌లో ఆ బృందం మూడవ స్థానంలో నిలిచింది. జూలై 30వ తేదీన మెడల్ మ్యాచ్ జరుగుతుంది.

## వారం రోజులుగా జలదిగ్బంధంలోనే లంక గ్రామాలు.. ప్రభుత్వం సాయం



భారీ వర్షాలకు వరదనీరు పోటెత్తడంతో వారం రోజులుగా కోనసీమ లంక గ్రామాలు జలదిగ్బంధంలోనే బిక్కుబిక్కుమంటున్నాయి. పి.గన్నవరం, సఖినేటిపల్లి, మామిడికుదురు, కొత్తపేట, అల్లవరం, ఆలమూరు, కపిలేశ్వరపురం మండలాలతో పాటు ముమ్మిడివరం మండలంలోని గురజాపులంక, లంక ఆఫ్ ఠానేలంక, కూనలంక జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. కోత, ముంపు భయంతో పొట్టిలంక వాసులు భయం గుప్పిట్లో వణుకుతున్నారు. ఐనవిల్లి లంక వాసులు వారం రోజులుగా పడవల్లోనే రాకపోకలు కొనసాగిస్తున్నారు. దీంతో వరద బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం నిత్యావసర వస్తువులను పంపిణీ చేసి అండగా నిలుస్తోంది. బాధిత కుటుంబాలకు 25 కిలోల బియ్యం, నిత్యావసరాలు, ఇళ్లు మునిగిన ప్రాంతాల్లో బాధితులకు ఆహారం పంపిణీ చేస్తున్నారు. వరద బాధితులకు రూ.3వేలు చొప్పున ప్రభుత్వం ఆర్థిక సాయం ప్రకటించింది. ఐనవిల్లి మండలం ఎదురుబీడెం కాజ్‌వేపై వరద ప్రవాహం ఉద్ధృతంగా కొనసాగుతోంది. వశిష్ఠ, వైనతేయ, గౌతమి నదుల్లో వరద ఉద్ధృతి కొనసాగుతోంది. లంక గ్రామాల్లో అరటి,బొప్పాయి, కూరగాయలు వంటి ఉద్యానపంటలు ఇంకా ముంపులోనే ఉండటంతో తీవ్ర నష్టం వాటిల్లింది. మరోవైపు, ధవళేశ్వరం వద్ద గోదావరి వరద నెమ్మదిగా తగ్గుతోంది. గోదావరి వద్ద నీటిమట్టం 15 అడుగులకు చేరింది. ప్రస్తుతం రెండో ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. సముద్రంలోకి 14.86 లక్షల క్యూసెక్కుల నీటిని అధికారులు విడిచిపెట్టారు.

## ఉదయం 5.30 గంటల నుంచే మెట్రో సేవలు ప్రారంభం



**హైదరాబాద్ :** నగరంలో మెట్రో రైళ్ల రాకపోకలు ఉదయం 5.30 గంటల నుంచే మొదలవుతాయని మెట్రో అధికారులు తెలిపారు. మెట్రో రైళ్లలో ప్రయాణించే వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. దానికి తోడు ప్రస్తుతం ఉన్న సమయాలను పొడిగించాలని నగర వాసులు కోరుతున్నారు. ఈనేపథ్యంలో ప్రయాణికుల రద్దీని దృష్టిలో పెట్టుకొని మెట్రో రైళ్ల వేళలను(%వీవీతీశీ `అవం%) పొడిగించాలని మెట్రో అధికారులు నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా సోమవారం నుంచి శు క్రవారం ఐటీ ఉద్యోగులు మెట్రో రైళ్లలోనే ఎక్కువగా ప్రయాణిస్తుండడంతో ప్రయోగాత్మకంగా శుక్రవారం ఉదయం 5.30 నుంచే మెట్రో రైలును నడిపామని, ఆ సమయంలో ప్రయాణి కుల ఆదరణ ఉండడంతో ఇక నుంచి ప్రతి రోజు ఉదయం 5.30 గంటల నుంచే అందించాలని నిర్ణయిం చామని తెలిపారు. మెట్రో రైళ్లు నగర వాసులకు ఎక్కువ సమయం అందుబాటులో ఉండేలా టైమ్ టేబు ల్స్‌ను మారుస్తున్నామని, ప్రయాణికుల నుంచి ఇచ్చే డిమాండుకు అనుగుణంగా మార్పులు ఉంటాయని అధికారులు తెలిపారు. మూడు కారిడార్‌లలోని టర్మినల్ మెట్రో స్టేషన్‌ల నుంచి మెట్రో రైళ్లు ఉదయం 5.30 నుంచే అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు.

## మద్యం పాలసీ కేసులో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌పై సీబీఐ చార్జిషీట్




**ఢిల్లీ:** మద్యం పాలసీ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌తోపాటు పలువురిపై సీబీఐ ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో చార్జిషీట్ దాఖలు చేసింది. మద్యం కుంభకోణానికి సంబంధించిన సీబీఐ కేసులో సీఎం జ్యుడీషియల్ కస్టడీని రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 25న పొడిగించిన విషయం తెలిసిందే. కేసు విచారణ ఆగస్టు 8న జరుగనున్నది. తిహార్ జైలు నుంచి కేజ్రీవాల్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. తిహార్ జైలులోనే కేజ్రీవాల్‌ను సీబీఐ అరెస్టు చేసింది.సీఎం కేజ్రీవాల్‌తో పాటు మాజీ డిప్యూటీ సీఎం మనీష్ సిసోడియా, ఎమ్మెల్సీ కవిత సైతం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు. ఇద్దరు నేతలకు జూలై 31 వరకు రౌస్ అవెన్యూ కోర్టు ఈ నెల 31 వరకు కస్టడీని పొడిగించింది. ఇంతకు ముందు జూలై 12న సీబీఐ విచారిస్తున్న ఎక్సైజ్ పాలసీకి సంబంధించిన అవినీతి కేసులో ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఈ నెల 25 వరకు జ్యుడీషియల్ కస్టడీని కోర్టు పొడిగించింది. సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ కేసులకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీ గడువు ముగియడంతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్‌ను ప్రత్యేక న్యాయమూర్తి కావేరీ బవేజా ముందు హాజరుపరుచగా.. కస్టడీని ఈ నెలాఖరు వరకు పొడిగించారు.

## హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ ఎక్కడ..?

### ఒకే రోజు 3 హత్యలా..? రేవంత్ సర్కార్‌పై అక్బరుద్దీన్ ఓవైసీ ధ్వజం



**హైదరాబాద్ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో శాంతి భద్రతలు పూర్తిగా విఫలం అయ్యాయని, రోజురో జుకు నేరాలు పెరిగిపోతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై ఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఓవైసీ ధ్వజమెత్తారు. శాసనసభలో పద్దులపై చర్చ సందర్భంగా అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడారు. హైదరాబాద్‌లో లా అండ్ ఆర్డర్ సమస్య గురించి నిన్న నేను, హరీష్ రావు మాట్లాడితే లా అండ్ ఆర్డర్ బాగుంది అని మంత్రి పేర్కొన్నారు. మళ్లీ నిన్న నగరంలో 3 హత్యలు చోటు చేసుకున్నాయి. టాస్క్ ఫోర్స్ పోలీసుల పని నేరస్థులను పట్టుకోవడం కానీ వాళ్లు రాత్రి పూట సామాన్యుల మీద లాఠీఛార్జ్ చేస్తున్నారు. హైదరాబాద్‌లో పోలీసులు రాత్రిపూట డ్యూటీలు చేస్తూ పగటి పూట పడుకుంటున్నారు. దీంతో హత్యలు పగటిపూట జరుగుతున్నాయని అక్బరుద్దీన్ ఓవైసీ పేర్కొన్నారు.అత్యవసర పరిస్థితుల్లో రాత్రి సమయాల్లో ఆస్పత్రులకు వెళ్తున్న వారిపై పోలీసులు లాఠీలు ఝులిపిస్తున్నారు. ఐటీ ఉద్యోగుల మీద కూడా పోలీసులు విరుచుకుపడుతున్నారు. హైదరాబాద్‌లో ఫ్రెండ్లీ పోలిసింగ్ లేదు. కనిపించిన వారిని కనిపించినట్టే కొడుతున్నారు. క్రిమినల్స్‌ను మాత్రం పట్టుకోవడం లేదు. వారిని శిక్షించడం లేదు. గంజాయి, డ్రగ్స్ తరలిస్తున్న వారి పట్ల పోలీసులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. సామాన్యులపై మాత్రం జులుం ప్రదర్శిస్తున్నారని ఓవైసీ తెలిపారు. హైదరాబాద్‌లో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు వెళ్తున్నాయి. ఒక ఏసీపీ నాకు ఫోన్ చేసి మీ ఏరియాలో పోలీస్ స్టేషన్ నిర్మాణానికి డబ్బులు సాయం చేయమని అడిగితే, నేనెందుకు ఇవ్వాలి మీకు లంచాలు వస్తున్నాయి కదా దానితో కట్టండి అని చెప్పాను. ఈ లంచాలపై ప్రభుత్వం ఈ అంశంపై దృష్టి సారించాలి. విచ్చలవిడిగా గంజాయి సేవిస్తూ చిన్నారులపై అత్యాచారాలకు పాల్పడుతున్నారు. అలాంటి వారిని పట్టుకుని కఠినంగా శిక్షించండి. అసలు హైదరాబాద్‌లో ఎక్కడుంది లా అండ్ ఆర్డర్ అని అక్బరుద్దీన్ ఓవైసీ రేవంత్ సర్కార్‌ను నిలదీశారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూలై 2024




# ఐటీ రిటర్నులు ఫైల్ చేస్తే కలిగే ప్రయోజనాలు తెలుసా?



గత ఆర్థిక సంవత్సరానికి గానూ ఆదాయపు పన్ను రిటర్నులను దాఖలు చేసేందుకు సమయం వచ్చేసింది. జులై 31 లోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంటుంది. నిర్దేశించిన పరిమితికి మించి ఆదాయం ఉన్నప్పుడు.. నిర్ణీత శ్లాబుల్లో పన్ను చెల్లించాలి. నిబంధనల మేరకు ఆదాయపు పన్ను రిటర్నులనూ సమర్పించాలి.ఆదాయపు పన్ను పరిధిలోకి రానివారూ రిటర్నులు దాఖలు చేయొచ్చు. అంతేకాదు నిర్ణీత గడువులోగా రిటర్నులు ఫైల్ చేయడం వల్ల కొన్ని ప్రయోజనాలు ఉన్నాయి. అవేంటో చూద్దాం..రుణం కోసం లేదా వీసా దరఖాస్తు సమయంలోనూ పన్ను రిటర్నులు ఉపయోగపడతాయి. బ్యాంకులు, ఇతర ఆర్థిక సంస్థలకు రుణం మంజూరుకోసం ఆదాయ రుజువు సమర్పించాల్సి ఉంటుంది.అందుకు రిటర్నులు సాయపడతాయి. దీంతో పాటు వీసా దరఖాస్తు సమయంలో ఐటీఆర్ సమర్పించడం వల్ల వీసా జారీ అవకాశాలు పెరుగుతాయి.ఐటీఆర్ ఫైల్ చేయడం వల్ల ఒక ఆర్థిక సంవత్సరంలో వచ్చే నష్టాలను తదుపరి సంవత్సరానికి జత చేయొచ్చు. అంటే పాత నష్టాలను భవిష్యత్తు ఆదాయానికి జతచేసి పన్ను భారాన్ని తగ్గించుకోవచ్చన్నమాట.ముఖ్యంగా స్టాక్ మార్కెట్ లేదా ఇతర వెంచర్లలో పెట్టుబడులు పెట్టే వారికి ఇది ప్రయోజనకరంగా ఉంటుంది.ఐటీ రిటర్నులు గుర్తింపు రుజువుగా ఉపయోగపడతాయి. ఏదైనా అధికారిక పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ఈ పత్రాలు ఐడెంటిటీ ప్రూఫ్‌గా ఉపయోగించుకోవచ్చు.నిర్దిష్ట సమయంలో ఐటీఆర్‌లను ఫైల్ చేసే వ్యక్తి క్రెడిట్ ప్రొఫైల్ మెరుగవుతుంది. క్రెడిట్ బ్యూరోలు క్రెడిట్ యోగ్యతను అంచనా వేసే సమయంలో దీన్ని పరిగణనలోకి తీసుకుంటాయి.దీంతో తక్కువ వడ్డీకే రుణాలు పొందొచ్చు.వ్యాపారాల కోసం, ప్రభుత్వ టెండర్ల కోసం బిడ్డింగ్ చేయాలన్నా.. ఐటీఆర్ ఫైల్ చేయడం కీలకం. రుజువుగా ఇది ఉపయోగపడుతుంది. అంతే కాదు టెండర్లను గెలుచుకొనే అవకాశాన్ని పెంచుతుంది.ఐటీఆర్ ఫైల్ చేయడం వల్ల సమగ్ర ఆదాయ వివరాలు మీ దగ్గర ఉంటాయి. ఇది ఒకరకంగా ఆర్థిక నిర్ణయాలు తీసుకోవడంలో ఉపయోగపడుతుంది. ఆదాయం, ఖర్చులు, పెట్టుబడులు వంటివి చూసుకుని భవిష్యత్‌కు తగిన ప్రణాళికలు రూపొందించుకోవచ్చు.వ్యక్తి సంపాదించిన ఆదాయం, మూలధన లాభాలు తదితరాలపైన నిబంధనల మేరకు పన్ను చెల్లించాల్సి ఉంటుంది. ఆదాయం పొందినప్పుడు %ఖణా% ఉంటుంది. మనం చేసే కొనుగోళ్లకూ టీడీఎస్ వసూలు చేస్తుంటారు. కొన్ని సందర్భాల్లో అదనపు పన్నులు చెల్లించి ఉండొచ్చు. వీటిని తిరిగి పొందాలంటే ఐటీఆర్‌లు ఫైల్ చేయాలి. సకాలంలో రిటర్నులు ఫైల్ చేయని వారిపై జరిమానా పడుతుంది. అందుకనే ఐటీఆర్ ఫైల్ చేయాలి.

# తగ్గిన వాణిజ్య సిలిండర్ ధర..

దిల్లీలో ప్రస్తుత ధర రూ.1,646కు దిగొచ్చింది. కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి.కొన్ని నెలలగా వాణిజ్య సిలిండర్ ధర తగ్గుతూ వస్తున్న విషయం తెలిసిందే. జూన్ 1న 19 కిలోల సిలిండర్ ధరను రూ.69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు.




దిల్లీ: వ్యాపారులు, వాణిజ్య సంస్థలకు ఊరటనిస్తూ చమురు మార్కెట్ కంపెనీలు వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరలను తగ్గించాయి.19 కిలోల సిలిండర్ ధర గరిష్ఠంగా రూ.32 వరకు తగ్గింది. దిల్లీలో ప్రస్తుత ధర రూ.1,646కు దిగొచ్చింది. కొత్త ధరలు నేటి నుంచే అమల్లోకి వచ్చాయి.కొన్ని నెలలగా వాణిజ్య సిలిండర్ ధర తగ్గుతూ వస్తున్న విషయం తెలిసిందే. జూన్ 1న 19 కిలోల సిలిండర్ ధరను రూ.69.50 తగ్గించారు. అంతకుముందు మే 1న కూడా ధరను సవరిస్తూ నిర్ణయం తీసుకున్నారు. అధిక నిర్వహణ వ్యయాలతో సతమతమవుతున్న హోటళ్లు, రెస్టారంట్లు సహా ఇతర వ్యాపారులకు దీంతో ఊరట లభిస్తోంది.అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరలు, డిమాండ్- సరఫరా, పన్ను విధానాల ఆధారంగా గ్యాస్ సిలిండర్ ధరలను ప్రతీనెలా సవరిస్తుంటారు. తాజా తగ్గింపునకు గల కారణాలను మాత్రం కంపెనీలు ప్రత్యేకంగా వెల్లడించలేదు. కానీ, సానుకూల స్థూల ఆర్థిక పరిస్థితులు, మార్కెట్‌లో స్థిరత్వం కారణంగానే ధరలు దిగొస్తున్నాయని నిపుణులు విశ్లేషించారు.పెట్రోల్, డీజిల్ ధరలతో పాటు గృహవినియోగ సిలిండర్ ధరలను మాత్రం కంపెనీలు సవరించలేదు. హైదరాబాద్‌లో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.855, విజయవాడలో రూ.844, విశాఖపట్నంలో రూ.811గా ఉంది. మరోవైపు లీటర్ పెట్రోల్ ధర హైదరాబాద్‌లో రూ.107.41, విజయవాడలో రూ.109.73, విశాఖపట్నంలో రూ.108.29గా ఉంది. లీటర్ డీజిల్ ధర వరుసగా.. రూ.95.65, రూ.97.56, రూ.96.17గా కొనసాగుతోంది.

# ఫ్లాట్‌గా ప్రారంభమైన స్టాక్ మార్కెట్ సూచీలు.. నిఫ్టీ ఏ 24,020

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు సోమవారం ఫ్లాట్‌గా ప్రారంభమయ్యాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని మిశ్రమ సంకేతాలు వీటిపై ప్రభావం చూపుతున్నాయి.ఉదయం 9:26 గంటల సమయంలో సెన్సెక్స్ 80 పాయింట్ల లాభంతో 79,113 వద్ద ట్రేడవుతోంది. నిఫ్టీ 12 పాయింట్లు ఎగబాకి 24,023 దగ్గర కొనసాగుతోంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.39 వద్ద ప్రారంభమైంది.సెన్సెక్స్-30 సూచీలో జేఎస్‌డబ్ల్యూ స్టీల్, భారతీ ఎయిర్‌టెల్, మారుతీ, టాటా స్టీల్, నెస్లే ఇండియా, టీసీఎస్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, ఎం అండ్ ఎం, రిలయన్స్ షేర్లు లాభాల్లో ఉన్నాయి. ఎన్‌టీపీసీ, పవర్‌గ్రిడ్, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఎల్ అండ్ టీ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఏషియన్ పెయింట్స్, టైటన్, ఎస్‌బీఐ, సన్ ఫార్మా షేర్లు నష్టాల్లో కొనసాగుతున్నాయి. అమెరికా మార్కెట్లు గతవారం నష్టాలతో ముగిశాయి. నేడు ఆసియా సూచీలు లాభాల బాటలో పయనిస్తున్నాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ బ్రెంట్ చమురు ధర 86.42 డాలర్ల వద్ద కొనసాగుతోంది. విదేశీ సంస్థాగత మదుపర్లు శుక్రవారం నికరంగా రూ.23 కోట్ల విలువ చేసే షేర్లను విక్రయించారు. దేశీయ సంస్థాగత మదుపర్లు రూ.6,658 కోట్ల వాటాలను కొనుగోలు చేశారు. స్టాక్ మార్కెట్లు ఈ వారం చాలా తక్కువ శ్రేణిలోనే కదలాడొచ్చని విశ్లేషకులు అంటున్నారు. కొద్ది రోజుల ర్యాలీతో షేర్ల ధరలు అధిక స్థాయిలకు చేరడం ఇందుకు కారణంగా నిలవవచ్చని చెబుతున్నారు.




# క్వార్టర్ ఫైనల్స్‌కు సాత్విక్-చిరాగ్ జోడీ.. భారత్, అర్జెంటీనా మ్యాచ్ డ్రా



పారిస్ ఒలింపిక్స్ బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్‌లో భారత జోడీ సాత్విక్-చిరాగ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. జర్మనీ జోడీ (మార్క్-మెర్విన్)తో సోమవారం జరగాల్సిన మ్యాచ్ రద్దయింది. మార్క్‌కు మోకాలి గాయం కావడంతో అతడు టోర్నీ నుంచి వైదొలిగాడు. దీంతో మ్యాచ్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్వాహకులు ప్రకటించారు. గ్రూప్ సిలో ఆర్డియాంటో-ఆల్ఫియన్ (ఇండోనేషియా) చేతిలో 21-13, 13-10 తేడాతో ఫ్రెంచ్ జోడీ లాబార్-కోర్వీ పరాజయం పాలవ్వడంతో సాత్విక్-చిరాగ్ క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు. దీంతో ఒలింపిక్స్‌లో క్వార్టర్స్ చేరిన తొలి భారత డబుల్స్ జోడీగా రికార్డు సృష్టించారు. మరోవైపు, పురుషుల సింగిల్స్‌లో సోమవారం జరిగిన గ్రూప్ స్టేజ్ మ్యాచ్‌లో స్టార్ షట్లర్ లక్ష్యసేన్ విజయం సాధించాడు. 21-19, 21-14 తేడాతో జులియన్ (బెల్జియం)పై గెలుపొందాడు.భారత్, అర్జెంటీనా మ్యాచ్ డ్రా.. పారిస్ ఒలింపిక్స్‌లో తొలి మ్యాచ్‌లో న్యూజిలాండ్‌ను ఓడించి శుభారంభం చేసిన భారత్.. సోమవారం పూల్ బిలోఅర్జెంటీనాతో జరిగిన తన రెండో మ్యాచ్‌ను 1-1తో డ్రాగా ముగించింది. గోల్ కోసం ఇరుజట్లు మొదటి క్వార్టర్ తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ సాధ్యపడలేదు. రెండో క్వార్టర్ ప్రారంభమైన కాసేపటికి (22వ నిమిషం) లూకాస్ మార్టినెజ్ గోల్ చేసి అర్జెంటీనాను ఆధిక్యంలో నిలిపాడు. దీంతో ఒత్తిడిలోకి వెళ్లిన భారత్ స్కోరును సమం చేయడానికి ప్రయత్నించింది. ఓటమి తప్పదనకుంటున్న సమయంలో 58వ నిమిషంలో హర్మన్‌ప్రీత్ సింగ్ గోల్ చేయడంతో స్కోరు సమం అయింది. టోక్యో ఒలింపిక్స్‌లో కాంస్యం గెలిచిన భారత్ ఈ సారి కన్నా మెరుగైన పతకం సాధించాలనే పట్టుదలతో ఉంది. తొలి మ్యాచ్‌లో 3-2తో న్యూజిలాండ్‌ను ఓడించింది. ఆరు జట్లతో కూడిన పూల్ బిలో మొదటి నాలుగు జట్లు క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంటాయి.క్వార్టర్ ఫైనల్స్‌లో నిరాశపర్చిన భారత ఆర్చర్లు..పారిస్ ఒలింపిక్స్‌లో పురుషుల టీమ్ క్వార్టర్స్‌లో భారత ఆర్చర్లు నిరాశపర్చారు. తరుణ్‌దీప్, ధీరజ్, ప్రవీణ్ బృందం టర్కీ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో నాలుగు సెట్లలో 53-57, 52-55, 55-54, 54-57 పాయింట్లు చేసింది. ఫైనల్ స్కోరులో భారత్ 2-6 తేడాతో ఓడింది.

# పారిస్ ఒలింపిక్స్.. భారత్‌కు త్రుటిలో చేజారిన పతకం

2024 ఎ ఇంటర్నెట్ డెస్క్: పారిస్ ఒలింపిక్స్‌లో భారత్ త్రుటిలో ఒక పతకం చేజార్చుకుంది. షూటింగ్ 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ పురుషుల ఫైనల్‌లో అర్జున్ బబుతా 208.4 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలిచాడు. ఒకదశలో రెండో స్థానంలో నిలిచిన అర్జున్ తర్వాత నాలుగో స్థానానికి పడిపోయి పతకాన్ని చేజార్చుకున్నాడు. అర్జున్ తన 13వ షాట్‌కు 9.9 పాయింట్లే సాధించాడు. తర్వాత పుంజుకున్న అతడు.. మళ్లీ 18వ షాట్‌కు 10.1 పాయింట్లు సాధించి నాలుగో స్థానానికి పడిపోయాడు. చివరి షాట్‌కు అర్జున్ 10.5 పాయింట్లు సాధిస్తే పతకం సాధించేవాడు. కానీ, 9.5 పాయిట్లు సాధించి నాలుగో స్థానంలో నిలిచాడు. చైనా షూటర్ షెంగ్ లిహావో (252.2 పాయింట్లు) స్వర్ణం సాధించాడు. దీంతో టోక్యో ఒలింపిక్స్‌లో అమెరికా షూటర్ షానర్ విలియమ్ (251.6 పాయింట్లు)ని అధిగమించి ఒలింపిక్స్‌లో కొత్త రికార్డు సృష్టించాడు. స్వీడన్‌కు చెందిన లిండ్‌గ్రెన్ విక్టర్ (251.4 పాయింట్లు) రజత పతకం దక్కించుకున్నాడు. క్రోయేషియా మారిసిక్ మీరాన్ (230.0 పాయింట్లు) కాంస్యం సాధించాడు.



# వారిద్దరూ నాకు మద్దతుగా నిలిచారు: రవి బిష్ణోయ్

శ్రీలంకతో జరిగిన రెండో టీ20లో టీమ్‌ఇండియా ఏడు వికెట్ల తేడాతో విజయం సాధించింది. దీంతో మూడు టీ20ల సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలుండగానే భారత్ కైవసం చేసుకుంది.రెండో టీ20లో భారత స్పిన్నర్ రవి బిష్ణోయ్ (3/26) అదరగొట్టి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. మ్యాచ్ అనంతరం బిష్ణోయ్ మాట్లాడాడు. కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పై ప్రశంసలు కురిపించాడు. సూర్య మంచి కెప్టెన్ అని, అతడి సారథ్యంలో బౌలింగ్ చేయడాన్ని ఆస్వాదిస్తున్నానని బిష్ణోయ్ చెప్పాడు. జింబాబ్వేతో టీ20 సిరీస్‌కు సారథిగా ఉండి.. లంకతో పొట్టి సిరీస్‌కు వైస్ కెప్టెన్‌గానియమితుడైన శుభ్‌మన్ గిల్‌మద్దతుగా నిలిచాడని రవి బిష్ణోయ్ పేర్కొన్నాడు."సూర్యకుమార్ కెప్టెన్సీ అద్భుతంగా చేస్తున్నాడు. ఆస్ట్రేలియా సిరీస్‌లో అతని సారథ్యంలో ఆడాను. కెప్టెన్‌గా రాణిస్తున్నాడు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీ బాగుంది. అతడి నాయకత్వంలో జింబాబ్వేతో టీ20 సిరీస్‌లో అద్భుతంగా ఆడాం. సూర్య, శుభ్‌మన్ మద్దతుగా నిలుస్తారు. కెప్టెన్ మనకు మద్దతు ఇచ్చినప్పుడు బౌలర్‌గా ఇంతకు మించి ఏమీ అడగలేం" అని బిష్ణోయ్ పేర్కొన్నాడు.ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్‌తో అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. "గంభీర్ ఐపీఎల్‌లో లఖ్‌నవూ సూపర్ జెయింట్స్‌కు రెండేళ్లు మెంటార్‌గా ఉన్నాడు. నేను అదే జట్టులో ఉండటంతో అతడితో మంచి అనుబంధం ఏర్పడింది. గంభీర్ నా బౌలింగ్‌లో ఎలాంటి మార్పులు చేసుకోవాలని చెప్పలేదు. ప్రస్తుతం బౌలింగ్ చేస్తున్న విధానాన్నే కొనసాగించాలన్నాడు. అతడి సలహాలు ఉపయోగపడ్డాయి. ఇప్పుడు కూడా ఉపకరిస్తాయి" అని తెలిపాడు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
30 జూలై 2024




# చెట్టినాడ్ ప్రాన్స్ మసాలా

**కావలసినవి:** శుభ్రం చేసిన రొయ్యలు: అరకేజీ, దాల్చిన చెక్క: చిన్న ముక్క, యాలకులు: రెండు, ఉల్లిపాయలు: రెండు, టొమాటోలు: రెండు, ఉప్పు: తగినంత, నూనె: పావుకప్పు, కరివేపాకు రెబ్బలు: నాలుగు, సోంపు: చెంచా, మిరియాలు: రెండు చెంచాలు, జీలకర్ర: చెంచా, ఎండుమిర్చి: నాలుగు, దనియాలు: చెంచా, పసుపు: అరచెంచా, అల్లంవెల్లుల్లి పేస్టు: రెండు చెంచాలు.

**తయారీ విధానం:** ముందుగా స్టవ్‌మీద కడాయిని పెట్టి సోంపు, మిరియాలు, జీలకర్ర, ఎండుమిర్చి, దనియాలు వేయించుకుని తీసుకోవాలి. ఈ మసాలా దినుసుల్ని మిక్సీలో వేసుకుని పావుకప్పు నీళ్లు పోసి మెత్తని పేస్టులా చేసుకుని ఇందులో అల్లంవెల్లుల్లి పేస్టు, పసుపు వేసి కలపాలి. ఇప్పుడు స్టవ్‌మీద కడాయిని పెట్టి నూనె వేసి దాల్చినచెక్క, యాలకులు, కరివేపాకు వేయించుకుని ఉల్లిపాయముక్కలు వేయాలి. అవి ఎర్రగా వేగుతున్నప్పుడు టొమాటో గుజ్జు వేసి కలపాలి. టొమాటో గుజ్జు మగ్గాక పావుకప్పు నీళ్లు పోసి, చేసిపెట్టుకున్న మసాలా, తగినంత ఉప్పు వేసి కలిపి అయిదు నిమిషాలయ్యాక రొయ్యల్ని వేయాలి. అన్నింటినీ కలిపి కూర దగ్గరకు అవుతున్నప్పుడు స్టవ్‌ని కట్టేయాలి.



# జాగ్రత్తగా లేకపోతే ఈ సమస్యలు తప్పవు!

లైంగిక హింస, సురక్షితమైన గర్భనిరోధక సాధనాలు/పద్ధతులు పాటించకపోవడం.. ఇలా కారణమేదైనా అవాంఛిత గర్భం దాల్చడం, సమాజానికి/కుటుంబానికి భయపడి గుట్టు చప్పుడుకాకుండా ఇంట్లోనే తమకు తామే అబార్షన్ చేసుకునే మహిళల సంఖ్య నానాటికీ పెరుగుతోందని పలు అధ్యయనాలు చెబుతున్నాయి. అయితే ఇలాంటి అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఏడాదికి సుమారు యాభై వేల మంది మహిళలు మృత్యువాత పడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనా వేసింది. అంతేకాదు.. ఇలాంటి స్వీయ వైద్యం భవిష్యత్తులో సంతానలేమితో పాటు ఇతర ప్రాణాంతక ఇన్ఫెక్షన్లకూ కారణమవుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసురక్షితమైన అబార్షన్ల కారణంగా ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు తలెత్తుతాయో తెలుసుకుందాం రండి..

**ఇన్ఫెక్షన్‌తో సంతానలేమి!**

ఇంట్లోనే అబార్షన్ చేసుకునే క్రమంలో మాత్రలు వాడడం, లేదంటే ఇతర పరికరాల్ని ఉపయోగించడం వల్ల గర్భాశయం పూర్తిగా శుభ్రపడకపోవచ్చు. తద్వారా అధిక రక్తస్రావం, జననాంగాల్లో ఇన్ఫెక్షన్.. వంటి తీవ్ర సమస్యలు తలెత్తచ్చు. ఇది క్రమంగా గర్భాశయం వరకు పాకి సంతానలేమికి సైతం దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. అంతేకాదు.. ఇన్ఫెక్షన్ మూలంగా రక్తం కలుషితమవడం, ఇది శరీరమంతా పాకి ప్రాణ సంకటం కావచ్చని హెచ్చరిస్తున్నారు. కాబట్టి ఇలాంటి అసురక్షిత గర్భస్రావాలకు పూర్తి దూరంగా ఉండడం మంచిదని చెబుతున్నారు.

**అధిక రక్తస్రావంతో ముప్పు!**

స్వీయ అబార్షన్లు అధిక రక్తస్రావానికి దారితీసే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. దీన్నే పేర్కొంటున్నారు. ఇలాంటి అసురక్షిత పద్ధతుల వల్ల ఒక్కోసారి రక్తనాళాలు డ్యామేజ్ అయి అంతర్గత రక్తస్రావం అయ్యే ప్రమాదమూ ఉందంటున్నారు. ప్రాణాల మీదకు వచ్చే దాకా ఈ సమస్యను గుర్తించలేం. అలాగే గర్భస్రావం చేసుకోవడమంటే బలవంతంగా నెలసరిని ప్రారంభించడమే! ఈ క్రమంలో అయ్యే బ్లీడింగ్‌ని అదుపు చేయడం కష్టమే అంటున్నారు నిపుణులు. ఇలా ఈ రెండు పద్ధతుల కారణంగా ఎక్కువ మొత్తంలో రక్తం బయటికి వెళ్లిపోయి రక్తహీనత తలెత్తడంతో పాటు అవయవాలకు రక్తం, ఆక్సిజన్ అందక అవి దెబ్బతినడం, ఒక్కోసారి ప్రాణాలకూ ముప్పు వాటిల్లచ్చని చెబుతున్నారు.

**మోతాదుకు మించితే విషమే!**



స్వీయ అబార్షన్లలో భాగంగా కొంతమంది హెర్బల్ పద్ధతుల్ని అనుసరిస్తుంటారు. ఇవి సహజసిద్ధమైనవే కాబట్టి ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నది వారి భావన. అయితే వీటివల్ల కూడా పలు తీవ్ర అనారోగ్యాలు తప్పవంటున్నారు నిపుణులు. మోతాదుకు మించి వీటిని తీసుకోవడం వల్ల అవి మేలు చేయడానికి బదులు విషపూరితంగా మారే ప్రమాదమే ఎక్కువంటున్నారు. ఈ క్రమంలో వీటిలోని అదనపు టాక్సిన్లు, ఇతర సమ్మేళనాలను వేరుచేసి తొలగించే క్రమంలో కాలేయంపై అధిక ఒత్తిడి పడుతుంది. తద్వారా అది డ్యామేజ్ అవడం లేదంటే పూర్తిగా దెబ్బతినే ప్రమాదమూ లేకపోలేదట!

# ఈ చెట్టుకు ఆడతోడు కావాలి!

మనుషులకు తోడు అవసరం కాబట్టి- పెళ్లీడుకొచ్చిన మగపిల్లలకు తగిన అమ్మాయిలను ఇంట్లో వాళ్లు వెతికి పెట్టడం సహజం. అయితే ఎప్పుడైనా చెట్లకి తోడును వెతకడం చూశారా!! ఇంగ్లండ్‌లోని సౌతాంప్టన్ యూనివర్సిటీకి వెళితే తోడును కోరుకునే చెట్టునూ, అందుకోసం వెతికే శాస్త్రవేత్తలనూ మనం చూడొచ్చు. చాలా ఏళ్ల క్రితం దక్షిణాఫ్రికాలోని నోయే అడవిలో మొదటిసారి 'ఎన్‌సెపలోటాస్ వూడి' అనే చెట్టును కనుగొన్నారు శాస్త్రవేత్తలు. పర్యావరణానికి మేలు చేసే వూడీ వృక్షాలను చాలానే గుర్తించారు కానీ అవన్నీ మగవే.

ఎక్కడా ఆడ చెట్టు ఆనవాళ్లు దొరకలేదు. అయితే ఇప్పుడా మగచెట్లు అంతరించిపోయే దశకు రావడంతో శాస్త్రవేత్తలు వాటికి తోడును వెతికే పనిలో పడ్డారు. అందుకోసం సౌతాంప్టన్ యూనివర్సిటీ సాయం తీసుకుని ప్రపంచంలోని అడవులన్నీ జల్లెడ పడుతున్నారు. డ్రోన్ కెమెరాలను రంగంలోకి దించి వీడియోలూ, ఫొటోలూ తీయిస్తున్నారు. ఏఐ సాయంతో వాటిలో ఎక్కడైనా ఆడ వూడీ ఆనవాళ్లు కనిపిస్తాయేమోనని వెతుకుతున్నారు. వూడీకి పెద్ద కష్టమే వచ్చిపడింది కదూ!



# మెదడులోనూ మైక్రోప్లాస్టిక్కే!

'ఇందుగలడందులేడని సందేహము వలదు...' అన్న మాట మైక్రోప్లాస్టిక్కుకి బాగా వర్తిస్తుందిప్పుడు. నిన్నమొన్నటిదాకా మహాసముద్రాల్లోనే ఇవి ఉండేవని భావించేవారు. ఇప్పుడు మనం రోజూ కొని తాగే సీసా నీళ్ళలోనూ కనిపిస్తున్నాయట. ఓ అంచనా ప్రకారం- మనం వారంలో సగటున ఐదు గ్రాముల మైక్రోప్లాస్టిక్ అణువుల్ని తింటున్నామట. అంటే, మనకు తెలియకుండానే ఓ ఏటీఎం కార్డంత ప్లాస్టిక్‌ని మింగేస్తున్నామన్నమాట! 'మరి అలా లోపలికి వెళుతున్న ప్లాస్టిక్ కేవలం జీర్ణాశయంలోనే ఉండిపోతోందా? ఇతర అవయవాలకూ పాకుతోందా?' అన్న ప్రశ్నతో తాజాగా పరిశోధనకి నడుం బిగించారు అమెరికాలోని న్యూమెక్సికో విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు. ఇందులో భాగంగా- ఎలుకలకి రోజూ మైక్రోప్లాస్టిక్స్ ఉన్న నీటిని తాగించారు. నాలుగువారాల తర్వాత వాటిని పరిశీలిస్తే- జీర్ణాశయంలోకి వెళ్ళిన మైక్రోప్లాస్టిక్స్ అణువులు ఆ తర్వాత కాలేయం, కిడ్నీలతోపాటూ మెదడులోకీ వెళ్ళడం గమనించారు. ఇలా వెళ్లడం వల్ల చాలా నష్టాలే ఉంటాయని చెబుతున్నారు శాస్త్రవేత్తలు. శరీరంలో చేరే ఈ మైక్రోప్లాస్టిక్ అణువులు రోగనిరోధక శక్తిలో అతికీలకమైన 'మైక్రోఫేగస్' వ్యవస్థ పైన ప్రభావం చూపుతాయట. దాంతో- శరీరంలో దీర్ఘకాలిక వాపులూ నొప్పులూ మునుపటికంటే పెరుగుతున్నాయంటున్నారు శాస్త్రవేత్తలు!



# కొరియన్ క్రేజు... తగ్గేదేలే!

కె-పాప్, కె-డ్రామా, కె-ఫుడ్, కె-ఫ్యాషన్ అంటే అందరికీ అర్థంకాకపోవచ్చు... కానీ టీనేజర్లను అడిగి చూడండి... 'మీకు ఇది కూడా తెలియదా' అంటూ వింతగా చూస్తారు. 'కె' అంటే కొరియన్ అనీ, అదీ దక్షిణ కొరియా అనీ, ఇప్పుడదే తమ స్టైలూ, ట్రెండూ అంటూ చెప్పకనే చెబుతారు. అంతగా ఇప్పుడు వాళ్లను ముంచేస్తోంది ఈ కొరియన్ వేవ్. ప్రపంచదేశాల్ని మాయ చేస్తున్న ఈ కె-క్రేజ్ మనదేశంలోనూ కొత్త మార్క్ వేస్తోంది... ఆ ముద్ర ఎంతలా ఉందంటే...ఒక అమ్మాయి చిన్నప్పటి నుంచీ తను అందంగా లేనని బాధపడుతుంటుంది. చూడ్డానికి వికారంగా ఉన్నావంటూ తోటి పిల్లలూ ఆట పట్టిస్తుంటారు. హైస్కూల్‌లోనూ ఎవరూ తనతో స్నేహం చేయడానికి ఇష్టపడరు. అది భరించలేక ఏడుస్తూ ఓరోజు చనిపోవాలని నిర్ణయించుకుంటుంది. అప్పుడే అనుకోకుండా వచ్చిన ఒక చిన్న ఆలోచన ఆ అమ్మాయి జీవితాన్నే మార్చేస్తుంది. అందంగా కనిపించడానికి మేకప్ వేసుకోవడం మొదలుపెడుతుంది. అది ఎంత బాగా చేసుకుంటుందంటే... ఆ మేకప్ వల్ల ఆ అమ్మాయి రూపురేఖలు పూర్తిగా మారిపోతాయి. ఎవరూ దాన్ని మేకప్ అనుకోనంత సహజంగా కనిపిస్తుందా అమ్మాయి. అలా ఆమె బాగా ఫేమస్ అయ్యి సెలెబ్రిటీలకు మేకప్ వేస్తూ కాస్మటాలజిస్ట్‌గా రాణిస్తుంది. పూర్తిగా ఒక అమ్మాయి అందం చుట్టూ ఉండే ఈ కథ... 'ట్రూ బ్యూటీ' అనే ఓ కొరియన్ డ్రామా. ఇది ఈతరం పిల్లల్ని ఎంతగా ఆకర్షించిందంటే... కొరియన్ సిరీస్ మీద మనసు పారేసుకునేంత. మేకప్‌లోనూ ఆ దేశానికి సంబంధించిన వస్తువుల్నే భాగం చేసుకునేంత. ఇదొక్కటే కాదు, ఇలా ఒక్క మేకప్ విషయంలోనే కాదు... అక్కడి సంస్కృతీ, ఆహారమూ, అలవాట్లూ, ఫ్యాషన్లు చూపిస్తూ ప్రేక్షకుల మనసు దోచేస్తున్నాయి ఈ కె-డ్రామాలన్నీ. అందుకే మరి, ఇతర దేశాలతోపాటూ మన దగ్గరా వాటికి ప్రత్యేక స్థానం వచ్చింది. పెద్ద పెద్ద షాపింగ్ మాళ్లలో అక్కడక్కడా విదేశీ దుస్తులు కనిపించడం వేరు. కేవలం వాటికోసమే ప్రత్యేక దుకాణాలు ఉండటం వేరు. కొరియన్ నటీనటుల్ని ఇష్టపడటంతోపాటు వాళ్లు వేసుకున్న దుస్తుల్నీ కోరుకుంటున్న టీనేజర్ల కోసం దిల్లీ, ముంబయి, చెన్నై, బెంగళూరు, హైదరాబాద్ లాంటి నగరాల్లో చాలాచోట్ల కొరియన్ క్లాతింగ్ దుకాణాలు వచ్చాయి. ఇంకా అమెజాన్, మింత్రా లాంటి ఆన్‌లైన్ సైట్లలోనూ కొరియన్ ఫ్యాషన్ పేరుతో విడిగా డ్రెస్సులు దొరుకుతున్నాయి. వీటిల్లో పై నుంచి కింద వరకూ ఉండే కొరియన్ సంప్రదాయ దుస్తులు 'హాన్‌బాక్'తో సహా మినీ-లాంగ్ స్కర్ట్స్, టాప్స్, ప్యాంట్స్, షర్ట్స్... ఇలా కొరియన్ స్టైల్ నెక్స్, ప్రింట్లతో బోలెడన్ని డ్రెస్సులు ఉన్నాయి. రెడీమేడ్‌గా ఉన్నవే కాదు, కొన్ని కొరియన్ ఫ్యాషన్ దుకాణాల్లో కె-డ్రామాల్లో కనిపించి, మెప్పించిన డ్రెస్సుల్నీ కావాలంటే తెప్పిస్తున్నారు. ఫ్యూజన్ కల్చర్ మొదలయ్యాక అన్ని ప్రాంతాల్లో అన్నిరకాల ఆహారపదార్థాలూ కనిపిస్తున్నాయి. కానీ చాలావరకూ ఒకటో, రెండో ఫేమస్ విదేశీ ఫుడ్స్ మాత్రమే అందుబాటులో ఉంటే... ఈ కె-క్రేజ్‌తో మాత్రం ఇప్పుడు రకరకాల రుచులతో కొరియన్ రెస్టరంట్లే వచ్చాయి. సలాడ్ రైస్‌తో ఉండే బిబిమ్‌బప్, క్యాబేజీ-కొరియన్ ర్యాడిష్‌లతో తయారుచేసే కిమ్చీ, కొరియన్ నూడుల్స్... ఇలా ఎన్నో రకాల ఫుడ్ ఐటమ్స్ మనవాళ్లకీ నోరూరిస్తున్నాయి. కె-పాప్ అభిమానుల్నీ ఆకట్టుకునేలా బీటీఎస్, బ్లాక్ పింక్ పోస్టర్లతో పూర్తిగా కొరియన్ థీమ్ హొటళ్లూ ఉన్నాయి. ఇంకా రకరకాల కొరియన్ సాసులూ, రైస్‌కేక్ ప్యాకెట్లూ... దుకాణాల్లో అమ్ముతున్నారు. అంతేకాదు, కొన్ని కొరియన్ ఫుడ్స్... మన ట్రెండ్స్‌లోకి వచ్చాయి. 'నీకు మాత్రమే ప్రత్యేకం' అన్నట్టుగా ఉండే 'బెంటో మినీ కేక్స్' అలా వచ్చినవే. కొరియన్ లైఫ్ భారత్‌లో ఎంతలా ప్రభావం చూపుతోంది అంటే- బొమ్మల దగ్గర్నుంచి బ్యాగుల వరకూ దొరికే కొరియన్ స్టోర్లతో పాటు పూర్తిగా కొరియన్ వస్తువుల్ని అందించే 'కొరికార్ట్, కొరియన్‌మార్కెట్.ఇన్' పేర్లతో ఆన్‌లైన్ షాపింగ్ వెబ్‌సైట్లూ అందుబాటులో ఉన్నాయి. వీటిల్లో పౌడర్ దగ్గర్నుంచి వంట పాత్రల వరకూ అన్నీ కొరియన్‌వే ఉంటాయి. కొరియన్ స్కిన్‌కేర్, కె-బ్యూటీఇండియా, కొరియన్ బ్యూటీ ప్రొడక్ట్స్... ఇలా రకరకాల ఇన్‌స్టాగ్రామ్ పేజీల ద్వారా కూడా కె-వస్తువుల అమ్మకాలు జరుగుతున్నాయి. నున్నగా, మెరిసే చర్మంతో ఆకట్టుకునే కొరియన్ల అందానికి ఫిదా అయిపోతూ అలాంటి గ్లాసీ లుక్కును తెప్పించే సౌందర్య ఉత్పత్తుల్ని ఇక్కడివారూ ఇష్టపడుతున్నారు. 24 క్యారెట్ల బంగారంతోపాటు రైస్ వాటర్, లావా బూడిద, వైట్ లోటస్, సుగంధ తైలాల్లాంటి సహజసిద్ధమైన పదార్థాల్ని వాడి తయారు చేసే కొరియన్ సౌందర్య ఉత్పత్తులకే ఓటేస్తున్నారు. మేకప్ వేసినట్టుగా కాకుండా సహజంగా కనిపించే ఈ కొరియన్ బ్యూటీ ఉత్పత్తుల్ని ఇదివరకు విదేశాల నుంచి తెప్పించుకుంటే- ఇప్పుడు మన దగ్గరా దొరుకుతున్నాయి. పెరిగిన ఈ కొరియన్ అభిమానాన్ని గమనించిన కొన్ని దేశీయ కంపెనీలూ కొరియన్ గ్లాసీ లుక్ క్రీమ్స్‌ని మార్కెట్లోకి తెచ్చాయి. ఇంకా చిట్టి చిట్టి హెయిర్ క్లిప్పులూ, ఫ్యాన్సీ హెయిర్‌బ్యాండ్లూ ఇదివరకే మార్కెట్లో ఉన్నా అవి కొరియన్ డ్రామాల్లోనూ కనిపించడంతో వాటికి మరింత క్రేజ్ పెరిగింది. హెయిర్ ఎక్స్‌టెన్షన్ల దగ్గర్నుంచి పిన్నుల వరకూ ఎన్నెన్నో కొరియన్ ఫ్యాన్సీ హెయిర్ యాక్సెసరీలు వచ్చాయి. అవేకాదు, 'ఫ్రంట్ బ్యాంగ్స్, బాయిష్ పిక్సీ, వేవీ బాబ్...' ఇలా రకరకాల కొరియన్ ఇన్‌స్పైర్డ్ హెయిర్ స్టైళ్లూ ట్రెండ్ అవుతున్నాయి. అలా మొదలైంది...దక్షిణ కొరియా... ఇంచుమించు ఐదుకోట్ల జనాభాతో ఉండే ఈ దేశం- ఇప్పుడు కొన్ని వందల కోట్ల మంది అభిమానుల్ని సంపాదించుకుంది. దేశ సంస్కృతిని విస్తరించుకుంటూ కె-పాప్, కె-డ్రామాలతో కొత్త ట్రెండ్‌ను సృష్టించింది. కొరియన్ వేవ్‌గా చెప్పే ఈ ట్రెండ్ 1990లో మొదలై ప్రస్తుతం ప్రపంచమంతా పాకిపోయింది. లాక్‌డౌన్‌లో దొరికిన వెసులుబాటుతో మరింత దూసుకుపోయింది. అది ఎంతలా అంటే... కొన్ని కోట్ల మంది చందాదారులతో నడుస్తున్న ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ చూసే ప్రతి పది మందిలో ఆరుగురు కొరియన్ డ్రామాలు చూస్తారట. అందుకే ఇప్పుడు ఇతర భాషలతోపాటూ హిందీ, తమిళం, తెలుగు భాషల్లోనూ ఈ కొరియన్ డ్రామాలు వచ్చేస్తున్నాయి. ప్రేమ, కుటుంబం, చదువు, పరిశోధన, థ్రిల్లర్... ఇలా రకరకాల అంశాల్లో ఆకట్టుకునే సన్నివేశాలతో తీర్చిదిద్దే కె- సిరీస్ అంతా ఈతరం ఆలోచనలకు చాలా దగ్గరవ్వడమూ, సాగతీతలు లేకుండా రెండూ, మూడూ నెలల్లోనే పూర్తయ్యే ఎపిసోడ్లతో ఉండటంతో యువతను కొరియన్ ప్రేమలో పడేస్తున్నాయి. ఎందరో అమ్మాయిల కలల రాజకుమారులు కొరియన్ హీరోలే అన్నట్టుగా మార్చేశాయి. ఇంకా, ఆ ఇష్టమే కొరియన్ భాషను నేర్చుకునేలా చేయడంతో పాటు కె-ఫ్యాషన్లను ఫాలో అయ్యేలా చేసింది.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
Roaming News



# కొత్త అందాలతో సికిందర్



బాలీవుడ్ లో అడుగు పెట్టి రెండు దశాబ్దాలకు పైగా పూర్తి అయినా కూడా ఇంకా ఏమాత్రం అందం తగ్గకుండా పాతికేళ్ల పడుచు అమ్మాయిలతో అందం విషయంలో పోటీ పడుతున్న సీనియర్ ముద్దుగుమ్మ షామా సికిందర్. సినిమా మరియు బుల్లి తెరపై ఈ అమ్మడు తనదైన ముద్ర వేసింది.నాలుగు పదుల వయసులో కూడా అందాల ఆరబోత విషయంలో కొత్త హీరోయిన్స్ కి పోటీ అన్నట్లుగా నిలుస్తున్న ముద్దుగుమ్మ షామా సికిందర్ తాజాగా బ్యాంకాక్ లో సందడి చేస్తుంది. అక్కడ బీచ్ ల్లో, పరిసర ప్రాంతాల్లో చక్కర్లు కొడుతూ ఆ ఫోటోలను ఇన్ స్టా ద్వారా తన ఫాలోవర్స్ తో షేర్ చేసుకుంటూ ఉంది.తాజా ఫోటో షూట్ లో అందాల షామా సికిందర్ పింక్ స్కిన్ టైట్ టాప్ లో అందాలను చూపిస్తూ, పొట్టి బ్లూ జీన్స్ నిక్కర్ తో థైస్ అందాలను చూపిస్తూ నడుము నాభి అందాలను చూపిస్తూ నెటిజన్స్ కి కన్నుల విందు చేస్తుంది. ఈ వయసులో ఇంతటి అందం కేవలం షామా కే సాధ్యం కావచ్చు అన్నట్లుగా ఆమె ఫాలోవర్స్ కామెంట్స్ చేస్తున్నారు.గతంలో పలు సార్లు బికినీ ఫోటోలను షేర్ చేసిన ముద్దుగుమ్మ షామా సికిందర్ ఈసారి ఈ ఔట్ ఫిట్ లో కూడా చాలా అందంగా, చూపు తిప్పుకోనివ్వనంత శృంగారభరితంగా ఉందంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఈ స్థాయి అందగత్తెకు బాలీవుడ్ లో దక్కాల్సిన గుర్తింపు దక్కలేదు. ఇప్పటి నుంచి అయినా వరుస ఆఫర్లు రావాలని ఆమె ఫాలోవర్స్ కోరుకుంటున్నారు.

# మన హీరోలు మారిపోతున్నారు.. ఏదైనా సినిమా కోసమే..




ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోలు అందరూ ఎక్కువగా కమర్షియల్ సినిమాలు చేసేవారు. సినిమా స్టోరీ మారిన హీరో లుక్ మాత్రం మారేది కాదు ఒకప్పుడు టాలీవుడ్ స్టార్ హీరోలు అందరూ ఎక్కువగా కమర్షియల్ సినిమాలు చేసేవారు. సినిమా స్టోరీ మారిన హీరో లుక్ మాత్రం మారేది కాదు. ఒక వేళ మార్చాల్సి వస్తే మ్యాకప్ తో మ్యానేజ్ చేసేవారు తప్ప క్యారెక్టర్ కి తగ్గట్లుగా ట్రాన్స్ ఫార్మ్ అయ్యేవారు కాదు. అలాగే కొన్ని సినిమాలలో హెయిర్ స్టైల్ మారుస్తూ ఉండేవారు. లుక్ మాత్రం ఒకేరీతిలో ఉండేది. గతంలో చిరంజీవి కొన్ని ప్రయోగాలు చేసినపుడు లుక్ చేంజ్ చేస్తూ ఉండేవారు. అయితే మెగాస్టార్ గా కమర్షియల్ ఇమేజ్ వచ్చిన తర్వాత అతని నుంచి పెద్ద చేంజ్ కనిపించలేదు. హెయిర్ స్టైల్, డ్రెస్సింగ్ స్టైల్ తో క్యారెక్టరైజేషన్ ని మన హీరోలు మేగ్జిమమ్ మ్యానేజ్ చేసేవారు. అయితే ఇప్పుడు స్టార్ హీరోల ఆలోచనలు మారాయి. తమిళంలో యూనివర్సల్ యాక్టర్ కమల్ హాసన్ క్యారెక్టర్ కి తగ్గట్లుగా తన లుక్ మార్చుకుంటూ ఉండేవారు. ఎక్కువగా తన బాడీ మీద తాను ప్రయోగాలు చేసుకునేవారు. తరువాత చియాన్ విక్రమ్ అయితే అవసరాన్ని బట్టి లావు కావడం, లేదంటే తగ్గడం చేస్తూ పెర్ఫెక్ట్ క్యారెక్టరైజేషన్ కోసం తనని తాను మార్చుకునేవారు. ఇప్పుడు ఈ అలవాటు తెలుగు హీరోలకి కూడా వచ్చింది. పుష్ప సినిమా కోసం అల్లు అర్జున్ ఫుల్ గా గెడ్డం పెంచడంతో పాటు జబ్బని పైకి పెట్టి పుష్పరాజ్ క్యారెక్టర్ ని కొత్తగా ట్రై చేశాడు. బాడీ లాంగ్వేజ్ కూడా పూర్తిగా మార్చుకున్నారు. కల్కి మూవీ కోసం ప్రభాస్ తన లుక్ మార్చుకున్నారు. అలాగే సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో చేయబోయే సినిమా కోసం స్లిమ్ కాబోతున్నాడంట. దీనికోసం రెండు నెలల పాటు ప్రభాస్ వర్క్ అవుట్ చేయబోతున్నట్లు తెలుస్తోంది. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ చేంజర్ లో ఐపీఎస్ ఆఫీసర్ పాత్ర కోసం పెర్ఫెక్ట్ బాడీ మెయింటేన్ చేస్తూ వస్తున్నాడు. బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కనుంది. ఈ చిత్రం కోసం స్లిమ్ అయ్యి స్పోర్ట్ మెన్ గా మారబోతున్నాడంట. నెలరోజుల పాటు ఈ క్యారెక్టర్ కోసం రామ్ చరణ్ సిద్ధం కానున్నట్లు తెలుస్తోంది. అలాగే ఉత్తరాంధ్ర నేటివిటీకి తగ్గట్లుగా లుక్, హెయిర్ స్టైల్, డైలాగ్ డిక్షన్ మార్చుకోవడానికి చరణ్ సిద్ధం అయ్యాడంట. అలాగే తారక్ ప్రతి సినిమాకి లుక్ పరంగా వేరియేషన్ ఉండేలా చూసుకుంటున్నారు. ప్రస్తుతం దేవర మూవీలో క్యారెక్టర్ కోసం రఫ్ లుక్ లోకి మారాడు. వార్ 2లో చేయబోయే ఆఫీసర్ క్యారెక్టర్ లో స్టైలిష్ గా కనిపించబోతున్నాడంట. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో తెరకెక్కనున్న మూవీ కోసం మాస్ అవతార్ లోకి మారబోతున్నట్లు తెలుస్తోంది. ఈ క్యారెక్టర్ కోసం తారక్ ప్రత్యేకంగా రెడీ అవ్వనున్నాడంట. అలాగే ఎప్పుడు ఒకే లుక్ మెయింటేన్ చేసే సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా రాజమౌళితో చేయబోతున్న సినిమా కోసం కండలు పెంచాడు. మొదటిసారి డిఫరెంట్ లుక్ లో కనిపించనున్నాడంట. ప్రస్తుతం ఈ మూవీకి సంబందించిన లుక్ టెస్ట్ జరుగుతుందని తెలుస్తోంది.

# ఆ సినిమాకి ప్రభాస్ ముహూర్తం పెట్టేసాడా?



కల్కి 2898 భారీ విజయం సాధించడంతో ప్రభాస్ విదేశాలకు చెక్కేసిన సంగతి తెలిసిందే. కల్కి సక్సెస్ ని విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నాడు కల్కి 2898భారీ విజయం సాధించడంతో ప్రభాస్ విదేశాలకు చెక్కేసిన సంగతి తెలిసిందే. కల్కి సక్సెస్ ని విదేశాల్లో ఎంజాయ్ చేస్తున్నాడు. ఇప్పటికే సినిమా 500 కోట్ల క్లబ్ లో చేరిపోయింది. అన్ని రకాల రికార్డులను చెరిపేస్తూ ముందుకెళుంది. సినిమా 1500 కోట్ల వసూళ్లు సాధిస్తుందని చిత్ర నిర్మాత అశ్వీనిదత్ ధీమా వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఆ నమ్మకం తమకుందని గంటా పథంగా చెప్పారు. మరి సినిమా ఆర్ ఆర్ ఆర్ రికార్డులను చెరిపేస్తుందా? లేదా? అన్నది చూడాలి. ఇక్కడ నుంచి స్థిరమైన వసూళ్లు రాబడితేనే అది సాధ్యమవుతుంది. ఆ సంగతి పక్కనబెడితే మరి విదేశాల నుంచి వచ్చిన తర్వాత డార్లింగ్ చేయబొయే పనేంటి? అంటే పెండింగ్ రాజాసాబ్ షూటింగ్ పూర్తి చేస్తారు. ఇప్పటికే నెమ్మదిగా సాగుతోన్న ఆ సినిమా షూట్ ని వీలైనంత త్వరగా పూర్తి చేయాలని ప్లాన్ చేస్తున్నాడు. అలాగే హనురాఘవపూడి ప్రాజెక్ట్ ని కూడా పట్టాలెక్కించడానికి డార్లింగ్ రెడీ అవుతున్నాడు. అక్టోబర్ లో ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ మొదలు పెట్టాలని భావిస్తున్నాడుట. ఆసినిమాకి కాల్షీట్లు కూడా కేటాయించేసాడని సమాచారం. వరల్డ్ వార్ బ్యాక్ డ్రాప్ లో సాగే ఓ లవ్ స్టోరీ ఇది. సీతారామం తర్వాత హనురాఘవపూడి ఈ సినిమాపైనే పనిచేసాడు. లవ్ స్టోరీలు ఎగ్జిక్యూట్ చేయడంలో హను ఓ బ్రాండ్ గా మారిన సంగతి తెలిసిందే. అయితే ఈ స్టోరీని వార్ నేపథ్యంలో ఏ రేంజ్ కి తీసుకెళ్తాడు? అన్నది చూడాలి. ప్రస్తుతం హనురాఘవపూడి ఈ సినిమా పనుల్లోనే బిజీగా ఉన్నారుట. హీరోయిన్ గా ఎవర్ని తీసుకోవాలి? కీలక నటులు ఎవరు? వంటి పనుల్లో తలమునకలై ఉన్నారుట. రష్మికా మందన్నా, మృణాల్ ఠాకూర్ పేర్లు ఇప్పటికే ప్రచారంలోకి వచ్చాయి? అయితే వాళ్లకన్నా ఫేం ఉన్న భామల్ని దించాలన్నది మరో ప్లాన్ గా తెరపైకి వస్తోంది. అలాగే సంగీత దర్శకుడిగా వివేక్ సాగర్ ని తీసుకున్నట్లు వినిపిస్తుంది. మరి అతడితో హను మ్యూజికల్ గా ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తాడో చూడాలి.

# త్రిప్తీ డిమ్రీ దిల్ ఇప్పుడు ఫుల్ ఖుష్!

యానిమల్ విజయంతో పాన్ ఇండియా లో త్రిప్తీ డిమ్రీ ఏ రేంజ్ లో ఫేమస్ అయిందో తెలిసిందే. యానిమల్ విజయంతో పాన్ ఇండియా లో త్రిప్తీ డిమ్రీ ఏ రేంజ్ లో ఫేమస్ అయిందో తెలిసిందే. ఒక్క సక్సెస్ అమెని రాత్రి కి రాత్రే స్టార్ భామల జాబితాలో చేర్చేసింది. చేసింది చిన్న పాత్ర అయినా అగ్ర పథాన కూర్చోబెట్టింది. ఏడేళ్ల క్రితమే బాలీవుడ్ లో కెరీర్ ప్రారంభించినా 2023 వరకూ త్రిప్తీ ఎవరో సరిగ్గా తెలియకుండానే సినిమాలు చేసింది. చెప్పుకోవడానికి ఐదు సినిమాలు చేసింది గానీ వాటిలో ఏది కూడా సరైన గుర్తింపును తీసుకురాలేదు. కానీ తాను పెట్టాల్సిన ఎఫెర్ట్ అంతా పెట్టి పని చేసింది. నటిగా ఎలాంటి హద్దులు లేకుండానే పెర్ఫార్మెన్స్ చేసింది. కానీ ఫలితం మాత్రం శూన్యంగానే కనిపించింది. ఏదైనా సమయం వచ్చినప్పుడు సక్సస్ వస్తుంది అన్నట్లు అలాంటి విజయం రావడానికి ఏడేళ్లు పటింది. తాజాగా ఈ జర్నీని ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. అభిమానులు నా పని గురించి మాట్లాడాలనేది నాకు ఎప్పటి నుంచో ఉన్న కోరిక. వాళ్లకిప్పుడు కృతజ్ఞత చెప్పే సరైన సమయం ఇదే. చేసిన సినిమాలు కొన్నే అయినా వాటి లో ఏది తృప్తినివ్వలేదు. అలాంటి తృప్తిని యానిమల్ ఇచ్చింది. ప్రేక్షకులు ప్రేమించడం అన్నది ఇప్పుడే మొదలైంది. ఎప్పటి నుంచో నా గురించి మాట్లాడాలి అనుకుంటోన్నది ఇప్పుడు జరిగింది. నేను పరిశ్రమకు వచ్చిన కొత్తలోనే అలా అనుకున్నాను. కాలక్రమంలో పరాజయాలు వచ్చే కొద్ది ఆ కోరిక మరింత బలంగా మారింది. ఎలాగైనా ప్రేక్షకులతో షెభాష్ అని పించుకోవాలి అన్న పట్టుదల పెరిగింది. ప్రేక్షకుల ప్రశంస అన్నది నటీనటులకు ఎంతో కీలకం. మరింత మెరుగ్గా, కష్టపడి పనిచేయడానికి అవి ఎంతగానో ఉపయోగ పడతాయి. లక్కీగా ఇప్పుడే స్టేజ్ లో ఉన్నాను. చాలా సంతోషంగా ఉంది. నాకిప్పుడు గాల్లో విహరిస్తున్నట్లు అనిపిస్తుంది అని తెలిపింది.



Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986